www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 181 | ఆదివారం | 27, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



# కదిలింది తెలంగాణ...

# 'పోరు'గల్లు బాటలోన...



**హైదరాబాద్,ఏప్రిల్26 (వార్త వేదిక సూర్య):** వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక,

- నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక
- భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
- 25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా
- కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
- కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్

పార్లమెంటు ఎన్నికల్లో బొకబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. మిగతా 2లో..

## గులాబీమయమైన ఓరుగల్లు

### రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి

### భారీగా ఏర్పాట్లు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**వరంగల్,ఏప్రిల్26(వార్త వేదిక సూర్య):** వరంగల్ నగరం గులబీమయంగా మారింది.ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు- సుదీర్ఘంగా పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్‌ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ మిగతా 2లో..

## పాక్ వెన్నులో వణుకుపుట్టేలా చర్యలుంటాయ్



- తుపాకీ పట్టినోడు ఆ తుపాకికే బలిగాక తప్పదు
- ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్ గాం ఘటన
- బిచ్చమెత్తుకునే దుస్థితికి చేరినా పాక్ బుద్ధి మారడం లేదు
- మోదీ సర్కార్ తీసుకునే కఠిన నిర్ణయాలకు అండగా నిలవండి
- రోజ్ గార్ మేళా మోదీకి ఇష్టమైన కార్యక్రమం
- 10 లక్షల ఉద్యోగాల భర్తీ మార్క్‌కు చేరుకున్నాం
- కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు హ్యాట్సాప్
- ఇష్టపడి పనిచేసి దేశానికి సేవ చేయండి
- హైదరాబాద్ ఎంసీహెచ్ఆర్డీలో 'రోజ్ గార్ మేళా'లో పాల్గొన్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- ఉద్యోగాలకు ఎంపికైన 100 మందికి అపాయిట్ మెంట్ లెటర్లు అందజేత

**హైదరాబాద్,ఏప్రిల్26(వార్త వేదిక సూర్య):** ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్‌గాం ఘటన అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తుపాకీ పట్టినోడు చివరకు ఆ తుపాకీకే బలికాక తప్పదని హెచ్చరించారు.

ఉగ్రవాదాన్ని అంత మొందించేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగా పాకిస్తాన్ వెన్నులో వణుకుపుట్టేలా చర్యలుండబోతున్నాయని అన్నారు.

ఈ విషయంలో మోదీ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోబోతోందని, ఇందుకు యావత్ దేశం అండగా నిలవాలని కోరారు. మిగతా 2లో..



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

- నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం

**నాగర్ కర్నూలు,ఏప్రిల్26(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు మిగతా 2లో..



## విద్య, వైద్యం, ఉపాధికి తొలి ప్రాధాన్యం

- ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం పేదలకు పంచడమే మా విధానం
- తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- ఇప్పటి వరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,000 కోట్ల ఆర్థికసాయం
- మీరే "తెలంగాణ రైజింగ్" బ్రాండ్ అంబాసిడర్లు
- భారత్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్26(వార్త వేదిక సూర్య):** భారత్ సమ్మిట్‌లో ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నా. తెలంగాణకు ఎంతో గొప్ప చరిత్రతో పాటు ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయి. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలంగాణ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో దశాబ్దాలపాటు పోరాడింది. విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళలు ఉద్యమానికి నాయకత్వం వహించారు. వారి పోరాటం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా గత పదేళ్లుగా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. తమ ఆకాంక్షల సాధన కోసం ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యంగా విద్యార్థులు, యువత, రైతులు, మహిళలు, అణగారిన కులాల ఆకాంక్షలు నెరవేర్చడం మా కర్తవ్యం. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను మేం ప్రారంభించాం. 15 ఆగస్టు 2024 న రూ.20,617 కోట్లు చెల్లించి 25లక్షల 50 వేల మంది రైతులను పూర్తిగా రుణ విముక్తులను చేశాం. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలంగాణ మిగతా 2లో..

## పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి

- తటస్థ విచారణకు తాము సహకరిస్తాం
- భారత్ నుంచి ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కొంటాం
- సింధూజలాల నిలిపివేత ఏకపక్ష నిర్ణయం
- పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ప్రకటన



**ఇస్లామాబాద్,ఏప్రిల్26(వార్త వేదిక సూర్య):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూదిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అలాగే ఎలాంటి మిగతా 2లో..




## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్?

**వరంగల్,ఏప్రిల్26(వార్త వేదిక సూర్య):** కర్రెగుటల్లో మావోయిస్టు పార్టీ వారం రోజుల నుండి కేంద్ర రాష్ట్ర కమిటీలతో ప్లీనరీ నిర్వహిస్తున్నారన్న సమాచారంతో భారీ ఎత్తున ఆక్టోపస్ బలగాలు గుట్టను చుట్టుముట్టి స్పెషల్ కమాండోస్‌తో ఎన్‌కౌంటర్‌లను కొనసాగిస్తున్నారు. శనివారం రాత్రివరకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు దాదాపు 25 మంది మావోలను పోలీస్ బలగాలు మట్టుబెట్టాయి. అయితే, ఎన్‌కౌంటర్ మృతుల సంఖ్య మిగతా 2లో..

## కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే?

- మూడేళ్లలోనే కట్టారు...మూడేళ్లలోనే కూలిపోయింది
- కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్26(వార్త వేదిక సూర్య):** ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# కదిలింది తెలంగాణ... 'పోరు'గల్లు బాటలోన...



(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీ యాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# గులాబీమయమైన ఓరుగల్లు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడానికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు- చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు-, 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు- చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ-ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు- చేశారు. ఇక, ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలి రానున్నారని పార్టీ నేతలు తెలియజేస్తున్నారు. అందుకు తగ్గట్టు-గానే.. 3000 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. ఈ బస్సులే కాకుండా.. డీసీఎంలు, ట్రాక్టర్లు, కార్లు, వ్యాన్లు ఇలా వేల సంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్‌లతో జనాలను వరంగల్ సభకు తరలించనున్నారు.

అయితే, చాలా రోజులుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన గులాబీ దళపతి కేసీఆర్ చేయబోయే ప్రసంగం గురించి రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పథకాల అమలు, కాంగ్రెస్ నేతల విమర్శలు ఇలా అన్నింటిపై ఆయన ఎలా రియాక్ట్ అవుతారోనని అందరు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా, భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన ప్రణాళికలను కూడా ఇదే వేదిక నుంచి కేసీఆర్ వివరించే అవకాశం ఉందని సమాచారం.

# కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే?

(మొదటి పేజీ తరువాయి)

కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమిషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే.

శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్ఎల్‌బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ- నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ- స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ- డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త , బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు. వారి సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

# విద్య, వైద్యం, ఉపాధికి తొలి ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి..**

రైతాంగానికి అప్పుల నుంచి విముక్తి లభించింది. భారతదేశంలోనే ఇది అతిపెద్ద రుణమాఫీ.

మా రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పేరుతో ఎకరాకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. భూమి లేని రైతుకూలీలకు ఒక్కో కుటుంబానికి




ఏడాదికి రూ.12,000 సాయం అందిస్తున్నాం. వ్యవసాయ రంగంలో భూమిలేని, భూమి కలిగిన రైతులకు కలిపి ఏటా రూ.20,000 కోట్లకు పైగా నిధులు ఇస్తున్నాం.. రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నాం. రైతు బీమా, పంటల బీమాలతో రైతులకు లబ్ధి చేకూరుస్తున్నాం. యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించాం. మేం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగలిగాం.

5 లక్షల మంది యువతకు ప్రయోజనం కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించుకున్నాం. ప్రజోపయోగ విధానాలను రూపొందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నీటిపారుదల, విద్యపై దృష్టి సారించారు. ఇందిరాగాంధీ రోటీ, కపడా ఔర్ మకాన్ అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారు.

ఆ తర్వాత వచ్చిన ముగ్గురు కాంగ్రెస్ ప్రధానులు రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, డాక్టర్ మన్మోహన్ సింగ్ వారు ఆధునికీకరణ, అభివృద్ధి, టెలికాం, సాఫ్ట్ వేర్ వంటి ప్రపంచ సాంకేతిక విప్లవాలపై దృష్టి సారించారు.

వారి కృషి వల్లే భారత్ ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు మా ప్రభుత్వంలో తొలి ప్రాధాన్యం. దావోస్, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్ లలో జరిగిన పెట్టుబడుల సదస్సులకు మేం హాజరయ్యాం. ప్రైవేటు రంగంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు రూ.2.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి.మా ప్రభుత్వానికి మహిళలు, రైతులు, యువతే ప్రధాన భాగస్వాములు. మా రాష్ట్రంలో అద్భుతమైన మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారు. కొంత మంది మహిళలు కలిసి స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్రంలో 67 లక్షల మంది స్వయం సహాయక సభ్యులున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చూడాలన్నదే మా లక్ష్యం.

సోలార్ పవర్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులకు మహిళలను యజమానులను చేశాం. మన విద్యుత్ పంపిణీ సంస్థలు వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు మహిళా సౌర విద్యుత్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. కార్పొరేట్ రవాణా సంస్థలతో పోటీ పడుతూ మహిళలు 600 బస్సులను నడుపుతున్నారు.

సోలార్ ప్లాంట్లు, ఈవీ బస్సులు నడపడంలో అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలతో మన మహిళా పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి మహిళను ఇంటి యజమానిని చేయాలని సంకల్పించాం. తొలి ఏడాదిలో 4,50,000 కుటుంబాలకు సొంత ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.22 వేల కోట్లు అందిస్తున్నాం.

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. మహిళలకు ఉచిత బస్సు పథకం కోసం 15 నెలల్లో రూ.5 వేల కోట్లు ఖర్చు చేశాం. 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం అందిస్తున్నాం. మా ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం.

రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ .10 లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తున్నాం. సీఎంఆర్ఎఫ్ ద్వారా పౌరుల ఆరోగ్య సంరక్షణ కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఏడాదిలో ఇప్పటి వరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,000 కోట్లు ఆర్థికసాయం అందించాం. మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్ ను కాలుష్యం నుంచి విముక్తి కల్పించేందుకు కృషి చేస్తున్నాం.

న్యూయార్క్ లోని హడ్సన్ నది, లండన్ లోని థేమ్స్ నది, టోక్యోలోని సుమిదాతో సహా అనేక నగరాల్లో నదీ, నదీతీర అభివృద్ధిని అధ్యయనం చేశాం. భవిష్యత్తులో మూసీ మన నగరానికి అతిపెద్ద ఆకర్షణగా మారి వేలాది మందికి ఉపాధిని కల్పిస్తుంది. హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు అనేక ఇన్ ఫ్రా ప్రాజెక్టులు చేపడుతున్నాం. 30 వేల ఎకరాల్లో ప్రపంచస్థాయి నగరం ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నాం.

370 కిలోమీటర్ల పొడవైన రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో రైలు విస్తరణ చేపడుతున్నాం. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం పేదలకు పంచడమే మా విధానం.

సంస్కరణల విషయంలో మేం పారదర్శకంగా, క్రియాశీలకంగా ఉన్నాం. త్వరలో గిగ్, యాప్ వర్కర్స్ వెల్ఫేర్ పాలసీని రూపొందించబోతున్నాం. ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాం. భారతదేశంలో కుల సర్వే నిర్వహించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం గర్వంగా ఉంది. దేశంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేపట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ. ట్రాఫిక్ పోలీస్ విభాగంలో థర్డ్ జెండర్‌ను రిక్రూట్ చేసుకున్న తొలి ప్రభుత్వం తెలంగాణ అని చెప్పడానికి సంతోషిస్తున్నా. మేం ఇప్పుడే పని మొదలు పెట్టాం ఇంకా చేయాల్సింది చాలా ఉంది.

ప్రజల జీవితాలను మార్చేందుకు మేం చేపట్టిన మిషన్ లో చేరాలని మీ అందరినీ ఆహ్వానిస్తున్నా. మీ అనుభవం, పరిజ్ఞానం, నైపుణ్యాలను మాతో పంచుకోండి. మీరే "తెలంగాణ రైజింగ్" బ్రాండ్ అంబాసిడర్లుగా మారి తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటండి.

## పాక్ వెన్నులో వణుకుపుట్టేలా

# చర్యలుంటాయ్

**మొదటి పేజీ తరువాయి..**

హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన 'రోజ్ గార్ మేళా' కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జీఎస్టీ చీఫ్ కమిషనర్లు సందీప్ ప్రకాశ్, వి.సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అత్యంత ఇష్టమైన కార్యక్రమం "రోజ్ గార్ మేళా". 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానన్న మాట నిలబెట్టుకున్న నాయకుడు మోదీ. 2022 అక్టోబర్ 22న 'ప్రారంభమైన రోజ్ గార్ మేళా' నేటికీ కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు 14 రోజ్ గార్ మేళాలను నిర్వహించి 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసినం.

ఈరోజు 15వ రోజ్ గార్ మేళా ద్వారా దేశవ్యాప్తంగా 51 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం. అంటే దాదాపు 10 లక్షల మార్క్ కు చేరుకున్నట్లే... ఏ చిన్న అవినీతికి, పొరపాట్లకు తావులేకుండా నిర్ణీత గడువులోగా ఇన్ని లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం మామూలు విషయం కాదు. మోదీ ప్రభుత్వానికి ఆ ఘనత దక్కింది. వాస్తవానికి ప్రభుత్వ శాఖల్లో ఖాళీలుంటే.. ఇతర ఉద్యోగులపై భారం పడుతోంది.

తద్వారా మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు సేవలందించడం కష్టమైంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు ఏ శాఖలో ఖాళీగా ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు ఆయా పోస్టులను ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో భర్తీ చేస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఎప్పటికప్పుడు ఖాళీలను భర్తీ చేసిన దాఖలాల్లేవ్. ఆ ఘనత మోదీకే దక్కుతోంది.

దేశవ్యాప్తంగా ఈరోజు 47 కేంద్రాల్లో రోజ్ గార్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నాం. 51 వేల మందికి అపాయిట్ మెంట్ లెటర్లు ఇవ్వడం గొప్ప విషయం. మన రాష్ట్రం విషయానికొస్తే హైదరాబాద్ సికింద్రాబాద్ లో నిర్వహించుకుంటున్నాం. ఇక్కడ ఎంసీహెచ్ఆర్డీ కేంద్రం నుండి సుమారు 700 మంది అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోబోతున్నారు.

వీరిలో 100 మంది అభ్యర్థులకు నా చేతుల మీదుగా నియామక పత్రాలు అందించడం ఆనందంగా ఉంది. ఈరోజు అపాయిట్ మెంట్ లెటర్లు అందుకోబోతున్న అభ్యర్థులకు, వారి కుటుంబ సభ్యులకు నా శుభాకాంక్షలు. వాస్తవానికి ఒక్కో పోస్టుకు భారీ ఎత్తున పోటీ నెలకొంది. ఆ పోటీని తట్టుకుని పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉద్యోగం సాధించిన మీ అందరికీ హ్యాట్సాఫ్..

ఎంతో కష్టపడి చదువుకుని ఉద్యోగం సాధించిన మీరంతా ఇకపై మీకప్పగించిన బాధ్యతలను ఇష్టపడి నిర్వర్తించి మంచి గుర్తింపు తెచ్చుకోండి. ఎప్పటికప్పుడు కొత్తగా వచ్చే టెక్నాలజీని, ఉద్యోగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగండి. మీకు తెలుసు. ఉద్యోగావకాశాల సృష్టికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నది మోదీగారి సంకల్పం. అందుకే 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసుకోగలిగాం. మాట ఇస్తే నెరవేర్చే ప్రభుత్వం నరేంద్రమోదీదే. గతంలో క్రమం తప్పకుండా వివిధ శాఖల్లోని ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసిన దాఖలాల్లేవు. ఆ ఘనత మోదీకే దక్కుతోంది.

అంతేగాదు స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా పేరుతో ఉద్యోగాలు చేసే స్థాయి నుండి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి మన భారతీయ యువతను ప్రోత్సహిస్తున్నారు. కరోనా హయాంలో అమెరికాసహా ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతే ఆత్మ నిర్భర్ ప్యాకేజీతో భారత్ ను ఆర్థికంగా స్థిరంగా ఉంచిన ఘనత మోదీ ప్రభుత్వానిదే.

పేదలకు బ్యాంకు ఖాతాలు లేని పరిస్థితుల్లో 'జన్ ధన్ ఖాతా'లను జీరో బ్యాలెన్స్ తో ప్రారంభిస్తామని చెబితే ప్రతిపక్షాలన్నీ హేళన చేశాయి. ఈరోజు దేశంలో బ్యాంకు ఖాతా లేని ప్రతి ఒక్కరికి జన్ ధన్ ఖాతాను ప్రారంభించి నయాపైసా అవినీతికి తావులేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఒకనా- నిత్యావసర వస్తువులు సహా అనేక వస్తువులను భారత్ దిగుమతి చేసుకునేది. మోదీ హయాంలో బియ్యం, నిత్యావసర వస్తువులుసహా అనేక ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి తీసుకొచ్చారు.

మన రాష్ట్రం విషయానికొస్తే... గత ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేయడంలో విఫలమైంది. పేపర్ లీకేజీలు, కాలయాపనతో నిరుద్యోగులకు అన్యాయం చేసింది. ఈ ప్రభుత్వంలో కూడా అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం వాటికి తావులేకుండా క్రమం తప్పకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోండి.

అంతేగాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రభాగాన నిలిచేందుకు నిరంతరం క్రుషి చేస్తున్నారు. గతంలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 5వ స్థానంలో నిలిపారు. మరో మూడేళ్లలో 3వ స్థానానికి తీసుకువచ్చే దిశగా పనిచేస్తున్నారు. అట్లాగే భారత్ కు స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా అప్పటికి అమెరికా, చైనాను అధిగమించి భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలన్నదే మోదీ ఆకాంక్ష. మోదీ జీ కృషిలో మీరంతా భాగస్వాములు కావాలని కోరుకుంటున్నా.

# పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

ముప్పునైనా ఎదుర్కొంటా మంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు- భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు- ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే భారత పాలకులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్?

(మొదటి పేజీ తరువాయి)

ఎంత అనేది కచ్చితంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. అయితే, మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకులతోపాటు ఏరియా దళాలు, నాయకులు భారీ ఎత్తున కర్రెగుట్టలో ఉన్నట్టు రుజువవుతోంది. బుధవారం నుండి మొద లైన అలజడి శని వారం రాత్రి వరకు కాల్పుల వరకు దారి తీసింది. కర్రెగుటల్లో భారీ ఎత్తున మావోయిస్టులు ఉన్నారనే ఉద్దేశంతో ఆ ప్రాంతానికి చెంది న ఆదివాసీలు మూడువేల మంది వరకు గుట్టపైనున్న మా వోయిస్టుల కోసం రక్షణ కవచంగా గుట్ట మధ్యభాగంలో అడ్డుగా నిలిచారు.

వారిని తాకకుండా పోలీస్ బలగాలు ప్రత్యేక హెలికాప్టర్లతో గుట్టపైకి దిగి స్మోక్ బాంబులతో దాడిని ప్రారంభించాయి. ఆ బాంబులతో స్పృహ కోల్పోయిన వారిని కాల్చడం మొదలుపెట్టగా ఆదివాసులు తిరుగుబాటును చేపట్టారు. ఈ తిరుగుబాటులో అధికశాతం ఆదివాసులే పోలీస్ కాల్పుల్లో మరణించినట్లు తెలుస్తోంది. కొంతమంది పోలీసులు కూడా గాయపడుతున్నట్లు భోగ ట్టా. కర్రెగుట్టల్లో మారణ హోమం జరుగుతోందని పౌర హక్కుల సంఘాలు నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుపుతూ కాల్పుల విరమణ కోసం వారితో చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

అయితే, వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుంటే నక్సలైట్లు, ఆదివాసీలు భారీ ఎత్తున మరణిస్తున్నారనేది రుజువవుతున్నది. నిన్నమొన్నటి వరకు ఎర్రగుట్టలో మావో యిస్టు నక్సలైట్లు ఉన్నారా లేరా అనేదానికి ఆధారం లేకుండా ఉంది. శనివారం ప్రొఫెసర్ హరగోపాల్ ఆధ్వర్యంలో పౌరహక్కులు, సంఘాల ప్రతినిధులతో వరంగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మావోయిస్టులకు, ఆదివాసీలకు ప్రాణహాని ఉందని, వెంటనే కేం ద్రం, చత్తీస్‌గఢ్ ప్రభుత్వం చర్చలు జరపాలని, అక్కడ ఎలాంటి మారణ హోమం జరగకుండా పోలీస్ బలగాలను వె నక్కు రప్పించాలనడం అక్కడి పరిస్థితిని తెలియజేస్తుంది.

### అసలేం జరుగుతోంది..

తెలంగాణచత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో అసలు ఏం జరుగుతుందనేది సర్వత్రా ఉత్కంఠగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. తెలంగాణచత్తీస్‌గఢ్ అడవుల్లో మావోయిస్టు పార్టీని అంతమొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆక్టోపస్ ఆధ్వర్యంలో ప్రత్యేక మిలటరీ దళాలను మోహరించి నక్సలైట్లను కాల్చిచంపుతున్నారు. ఎక్కడ కూడా కాంప్రమైజ్ లేకుండా వారికున్న సమాచారం మేర కు చత్తీస్‌గఢ్‌లోని ప్రధాన స్థావరాలపై దాడులు చేసి భారీ ఎత్తున నక్సల్స్ నేతలను హత మార్చి, ఆయుధసంపత్తిని స్వాధీనపరుచుకున్నారు. ఐదు రాష్ట్రాల మావోయిస్టులు పో లీసు దాడులను తట్టుకునేందుకు కార్యాచరణ, భవిష్యత్ వ్యూహంపై చర్చించేందుకు గత వారం కీలకమైన నేతలు దళాలు కర్రె గుట్టల్లో ప్లీనరీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ప్లీనరీ సమావేశాలకు సంబంధించి ఎన్ని రోజు లు నిర్వహించాలి.. అందుకు సంబంధించిన ఆహారం.. ఇతర అవసరాలకు సంబంధించిన సరంజామా మొత్తం నెల రోజులకు సరిపడా సర్దుబాటు చేసుకొని కర్రెగుట్టల్లోనే ఉంచినట్లు తెలుస్తోంది.

ఆయుధాలు, నగదు బంగారంతో సహా మావోయిస్టు కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ నాయకత్వం మొత్తం అక్కడ సమావేశమైనట్లు భోగట్టా. ప్రశాంతంగా జరుగుతున్న సమావేశంలో చత్తీస్‌గఢ్ నుండి మరోవైపు వెళ్లడానికి పరిస్థితిలు అనుకూలంగా ఉన్నాయా.. ఇక్కడ పోలీసు బలగాలను ఎదుర్కొంటూ యుద్ధం చేయాలనే దానిపై ప్లీనరీలో చర్చించినట్లు తెలిసింది. ఈ సమయంలోనే పోలీసులకు విషయం తెలియడంతో భారీ ఎత్తున పోలీసు బలగాలు చుట్టుముట్టడంతో మావోయిస్టు అధినాయకత్వం ఆందోళనకు గురై అక్కడి నుండి ఎస్కేప్ కావడానికి ప్రయత్నాలు చేశారు. అయితే ఆ ప్రాంతానికి సంబంధించిన మావోయిస్టు నాయకులు ఎక్కువగా ఉండటం వల్ల ఆదివాసీల మద్దతు కలిసి రావడంతో పాటు కీలక నేతలు, కొన్ని దళాల ప్రతినిధులు, సభ్యులు కూడా రహస్యదారుల గుండా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినట్టు తెలుస్తోంది. అయినప్పటికీ అక్కడ ఆదివాసీలు ఎక్కువగా ఉండడం వల్ల వారిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా 3,000 మంది ఆదివాసీలు కర్రెగుట్టల పైకి వచ్చారని భోగట్టా.

ప్రస్తుతం కర్రె గుట్టల గుహల్లో ఒరిజినల్ మావోయిస్టు దళాలు కొన్ని ఉండవచ్చుననే అనుమానాలు కూడా బలపడుతున్నాయి. వారితోపాటు ఆదివాసీలు, వారితో కలిసి పనిచేసినందున వారిని కూడా పోలీసులు టార్గెట్ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం నుండి పోలీసు బలగాలు హెలికాప్టర్ ద్వారా గుట్టపైకి చేరుకొని స్మోక్ బాంబులు వేసి స్పృహ కోల్పోయిన వారిని చంపేస్తున్నట్లు తెలుస్తోంది. శనివారం వరకు కర్రెగుట్టలో ఎంతమంది మావోయిస్టులు మరణించారనేది ఇంకా స్పష్టత లేకపోయినా..దాదాపు 25 మంది వరకు ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయినట్టు తెలిసింది. పోలీసులు కూడా మావోయిస్టులు మరణిస్తే వారి డెడ్‌బాడీలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తారు. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తిస్థాయిలో సెర్చ్ కానందున పోలీస్ బలగాలు కూడా అక్కడ ఏం జరుగుతుందనేది ప్రకటించడం లేదు. కర్రెగుట్టల్లో కూడా మావోయిస్టు అగ్రనేతల సభ్యుల కన్నా ఆదివాసీలే బలవుతున్నారనేది పౌరహక్కుల సంఘాలు చెబుతున్న మాట. రాష్ట్రపతికి, హోంశాఖకు ఎవరు ఎన్ని రకాలుగా ఆక్రోసించినా, ఎవరికి విజ్ఞాపన చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించక పోవడంతో ఆదివాసీల ఊచకోత కొనసాగుతూనే ఉందనేది పౌర హక్కుల సంఘం నేతల ఆవేదన.చుట్టున్న గ్రామాలను దిగ్బంధించిన పోలీసులు

కర్రెగుటల్లో ఉన్న మావోయిస్టు పార్టీ దళాలకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందకుండా ఉండేందుకు పోలీసు బలగాలు ఆ గ్రామాలను దిగ్బంధించాయి. దీంతో ఆదివాసీ గ్రామాలన్నీ వారి ఆధీనంలోకి వెళ్ళిపోయాయి. మంచినీళ్లు, ఆహారసరుకులు, ఇతర వనరులు వారికి అందకుండా ఎవరూ సహాయ పడకుండా ఉండేందుకు చుట్టూ పోలీసు క్యాంపులను ఏర్పాటు చేశారు.

దానివల్ల ఎన్ని రోజులు కర్రెగుటల్లో మావోయిస్టులు ఉన్నా వారికి ఆహార వస్తువులు అందకపోతే బయటకు రావడం లేకుంటే అందులోనే ఎన్‌కౌంటర్ చేయొచ్చు అనే ఉద్దేశంతో పోలీసులు చక్రబంధం చేశారు. ప్రస్తుతం ఐదు రోజుల నుండి పోలీసులు గ్రామాలను దిగ్బంధించడంతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

### పోలీస్ బలగాల అదుపులో కేంద్ర కమిటీ సభ్యుడు

కర్రె గుట్టలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌లో పోలీస్ బలగాలు కేంద్ర కమిటీ సభ్యుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. రహస్య మార్గాల నుండి వెళ్తున్న మావోయిస్టులపై నిఘాను ముమ్మరం చేసిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుంటున్నట్టు తెలిసింది.




## వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలని పిలుపు

**- ఏర్వ సరిత మహేష్**



**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** నేడు వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని సులేమాన్ నగర్ డివిజన్ నుండి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఏర్వసరిత మహేష్ ప్రజలు, కార్య కర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రజతోత్సవ సభలో ప్రభుత్వానికి ప్రజా సమస్యలను తెలియజేసి కనువిప్పు కలిగించాలనే ఉద్దేశంతో ఈ సభ నిర్వహించబడుతోంది. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను విస్మరించింది. పాలన గాలికి వదిలేసి తమ స్వార్థపూరిత పనుల్లోనే మునిగిపోయింది అని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని ఈ సభ ద్వారా ప్రజలకి స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి సభను ఘనవంతం చేయాలని ఆమె కోరారు. రజతోత్సవ సభకు భారీగా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు.

## సికింద్రాబాద్: బిఆర్ఎస్ పార్టీ ఛలో వరంగల్ వాహనాల స్టిక్కర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్,ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** దసికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ నేతలు ఛలో వరంగల్ కార్యక్రమానికి భారీగా జనం తరలివెల్ల నున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. సితాఫలమండీ లో ఆయన శనివారం కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నేతల సమావేశం నిర్వహించారు.



ఛలో వరంగల్ కార్యక్రమం వాహనాల స్టిక్కర్లను పద్మారావు గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ లోని అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సితాఫలమండీ, బౌద్ధ నగర్ మున్సిపల్ డివిజన్లలోని అన్ని బస్తీలు, కాలనీల నుంచి భారీగా తరలివేల్లెందుకు ప్రజలు స్వచ్ఛంధంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సి ఉందని తెలిపారు. కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ శ్రీకాంత్ ,రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నేతలు రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 1 వేయి 493 మంది రైతుల ఖాతాలలో 35 లక్షల రూపాయలు జమ

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు 1 వేయి 493 మంది రైతుల వద్ద నుండి 12 వేల 74 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 35 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సామాన్యులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

**భారత పర్యటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను బహిరంగ ప్రదేశాల్లో ఉరి తీయాలి: ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్**

**మహేశ్వరం,ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటన పై లేమూర్ గ్రామం లో నాయకులు కోరుప్రోలు రాణాప్రతాప్, మాజీ ఎంపీటీసీ మూల హన్మంత్ రెడ్డి, డిల్లి శ్రీధర్, చిన్నగాళ్ల ఆంజనేయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అమాయక భారత పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే సైనికులు పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ



ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మంచాల భాస్కర్, వంగ పవన్ రెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి,గుల్విి దేవేందర్,చిన్నగాళ్ల రాజభూషణం,ఎడ్ల రవీందర్,తవిటి సురేష్ కడ్తల రత్నం, గుల్వి రాములు గోల్కొండ సుధాకర్, గుల్వి శ్రీను, ముచర్ల దాస్,గూడూరు రవీందర్ రెడ్డి,కాశంశెట్టి కిషన్,ఎగ్గిడి బిక్షపతి,గొల్లగూడెం ప్రవీణ్, మంచాల స్వామి, చిన్నగాళ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో అధికారాల వికేంద్రీకరణ

**పారదర్శకత, జవాబుదరితనమే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం**

**రైతులకు అత్యంత ప్రతిష్టాత్మకమైనది భూభారతి చట్టం**

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





**సంగారెడ్డి(పటాన్చెరు) ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** భూ భారతి (భూమి హక్కుల చట్టం- 2025)ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. పటాన్‌చేరు మండలం కేంద్రంలోని అంబేద్కర్ ఫంక్షన్ హాల్, రామచంద్రాపురం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్, అమీన్పూర్ మండలం సంబంధించి బాలాజీ కన్వెన్షన్ హాల్లో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలెక్టర్ పాల్గొన్నారు.పఠాన్ చెరువు అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి చట్టంతో అధికారుల వికేంద్రీకరణ జరిగిందని, పారదర్శకత జవాబుదారితనమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. భూసమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరాలన్నారు.రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చరాని భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు.భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం భూ భారతి చట్టంతోపాటు, నియమ నిబంధనలు ఒకేసారి తయారు చేసిందని, రికార్డుల నిర్వహణ, సవరణ రిజిస్ట్రేషన్ , మ్యుటేషన్, సాదా బైనామ ,పౌతి,వంటి అంశాలను కలెక్టర్ వివరించారు.ధరణిలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు.రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు.ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. ప్రజలందరికీ ఉచిత న్యాయ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.ఇంతకు ముందు ఉన్న చట్టం లో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, పటాన్చెరు, అమీన్పూర్, రామచంద్రపురం మండలాల తాసిల్దారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, రైతులు రైతు సంఘ నాయకులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక గులాబీ జెండా

**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**





**మహేశ్వరం, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** స్వరాష్ట్రం కోసం పుట్టిన జంట పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన గౌరవజెండా మన గులాబీ జెండా.ఈ గర్వదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజక వర్గంలోని సరూర్నగర్ డివిజన్, మహేశ్వరం నియోజకవర్గం మాజీ యూత్ వింగ్ అధ్యక్షులు లోకసాని కొండ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ కాలనీలో గులాబీ జెండాను ఉత్థానంగా ఆవిష్కరించారు మాజీ మంత్రి, ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం పరంగా దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది.

ప్రతి ఒక్కరూ రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములై ముందుకు సాగాలి," అని పేర్కొ న్నారు. ఓరుగల్లు మహాసభను ఘనంగా విజయవంతం చేయాలని పిలుపు నిచ్చిన ఆమె, భారీ బైక్ ర్యాలీకి శ్రీకారం చుట్టారు. పట్టణ వీధుల్లో భారీ సంఖ్యలో యువతీ యువకులు బైక్ లపై తెలంగాణ నినాదాలతో ఊరేగిపోగా, ప్రజల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహ భరితంగా జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో అంకి రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు సాజిద్, రాగం ఎల్లయ్య యాదవ్, మైనార్టీ నాయకులు ఇస్మాయిల్ గౌని శ్రీనివాస్ గౌడ్ ,సోషల్ మీడియా కన్వీనర్ వుత్తుపల్లి శ్రీనివాస్ ,సుశీల రెడ్డి , రాజేష్ గౌడ్ , కొండా గిరి గౌడ్, రిషి, గోవర్ధన్ రెడ్డి, జహీర్, ప్రత్యుష్, రాగం సునీల్ యాదవ్ ,కదారి రాజు యాదవ్ ,ఆకుల అరుణ్ కుమార్ , కిరణ్ , సాయి కిరణ్ ,రాగం సురేష్ యాదవ్ ,ఫయాజ్, కట్ట ప్రవీణ్ ,తేజ, సాలమ్మ ,రజాక్, సాజిద్, రాజశేఖర్ , గుఫ్రాన్ ,భాగ్య లక్ష్మి , మదర్ ,బాలరాజ్ సుధ ,శృతి , జహంగీర్ ,నరేశ్ గౌడ్ , యాదగిరి , దేవరాజ్ , శివ ముదిరాజ్ , ఏలాద్రి ,కిషోర్ , మురళి ,తదితరులు పాల్గొన్నారు.

# మే 4న జిల్లాలో నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (వార్త వేదిక సూర్య):** జిల్లాలో మే 4వ తేదీన నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఎసిపి ప్రకాష్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మే 4వ తేదీన జరుగనున్న నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో జరుగనున్న నీట్ పరీక్షకు 1 వేయి 204 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఇందుకు గాను జిల్లాలో 4 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల, రాజీవ్ నగర్, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాలను పూర్తి బందోబస్తుతో భద్ర పర్చడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144, 163 సెక్షన్లు అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాల రవాణా జరుగుతుందని, ఇందుకు గాను పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున ఉదయం 9 గంటల లోపు ప్రశ్నాపత్రాలు కంట్రోల్ రూమ్ లో ఉంచాలని, నీట్ పరీక్ష విషయాలకు సంబంధించి ఎలాంటి పరిజ్ఞానం లేని ఇన్విజిలేటర్లను నియమించాలని, తదనుగుణంగా ఇన్విజిలేటర్ల జాబితా రూపొందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, ప్రతి



అభ్యర్థిని పరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, మహిళా అభ్యర్థుల పరిశీలన కొరకు మహిళా సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్ష ముగిసిన తరువాత ఓఎంఆర్ పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 4 పరీక్షా కేంద్రాలలో ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక ముఖ్య పర్యవేక్షకుడు, పాలనా విభాగం నుండి ఒక నోడల్ అధికారి, పోలీసుశాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓఆర్ఎస్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి అధికారులు బస్సులు నడిపించాలని, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా పరీక్షా కేంద్రంలోనికి ఎవరికి అనుమతి ఉండదని తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాలలో వీల్చైర్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చక్రపాణి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ ప్రసాద్, వైద్య-ఆరోగ్యశాఖ, రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఉద్యోగులతో సమానంగా గోల్డ్ ఆప్రైజర్స్ గౌరవం ఇవ్వాలి

16

**- ఎఐఈబిఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు**

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** బ్యాంకు ఉద్యోగులతో సమానంగా గోల్డ్ అప్రైజర్స్ గౌరవం ఇవ్వాల్సిందేనని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం (ఎఐఈబిఏ) జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు అన్నారు. హైదరాబాద్, కర్మన్ ఘాట్, ఏపిఆర్ గార్డెన్స్ లో శనివారం తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ ప్రథమ మహాసభ ఘనంగా జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు టి.రవీందర్ నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలకు బి.ఎస్.రాంబాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ బ్యాంకుల అర్థిక వృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న గోల్డ్ అప్రైజర్స్ అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడంతో పాటు గోల్డ్ అప్రైజర్స్ వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య కార్డులను అందజేయాలన్నారు. అదేవిధంగా వారికి కమిషన్ వేతనం రూపంలో అందజేసి గౌరవ ప్రదమైన జీవితాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఇటీవల రిజర్వుబ్యాంక్ విడుదల చేసిన మార్గ దర్శకాలు గోల్డ్ అప్రైజర్స్ పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయని వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంక్‌ల్లో రుణాలు ఏగవేసిన బడా కార్పొరేట్లకు లక్షల కోట్లను మాఫీ చేసిన ఆర్‌బిఐ, అదే బ్యాంక్ ఆర్థిక వృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్న గోల్డ్ అప్రైజర్కు మాత్రం అన్యాయం చేస్తోందని విమర్శించారు. సుదీ ర్ఘ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకు గోల్డ్ అప్రైజర్స్ సంసిద్ధంగా ఉండాలని నాయకులకు దిశా నిర్దేశనం చేశారు. పహాల్గాంలో ఉగ్ర ముకల దాడిలో మరణించిన వారికి మహాసభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు.




ఈకార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శులు పి.వి.కృష్ణరావు, నల్లపరెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శులు సమద్ ఖాన్, అజయ్ కుమార్, మధు సూదన్, తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్రోజు రాఘవ చారి, ఆంధ్రప్రదేశ్ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఈ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఆపన్నహస్తం సీఎంఆర్ఎఫ్

**మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచెన్ అన్నగారు లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం నియోజకవర్గ 40 మందికి అందజేత**

**మహేశ్వరం, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పారదర్శకంగా సీఎం రిలీఫ్ ఫండ్స్ అందిస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో పలు కారణాలతో అనారోగ్యం పాలైన బాధితులకు నేరుగా 40మందికి కేఎల్ఆర్, అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్స్ కు నిధులు కొరత లేకుండా ఎప్పటికప్పుడు చెక్కులు అందిస్తున్నామని కిచ్చెన్నగారు తెలిపారు. పేదలకు ఆపన్నహస్తంగా సీఎంర్ఫ్ నిలుస్తుందని లక్ష్మారెడ్డి,కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దొంగస్వాముల బాగోతం గ్రామస్తుల చేతిలో దేహశుద్ధి

**- పనకబండ గ్రామంలో వెలుగు చూసిన ఘటన**

**మోత్కూరు, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** ఆంజనేయ స్వాముల మాలలతో ఇంటింటికి బొట్లు పెట్టి గ్రామస్తుల నుండి వేల రూపాయల వసూలు చేసిన ఘటన మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో శనివారం నాడు వెలుగు చూసింది. శనివారం ఈ బాగోతం ఆ నోట ఈ నోట బయటపడి గ్రామస్తులంతా ఒక్కటై దొంగ స్వాములను పట్టుకొని దేహశుద్ధి చేసి, గ్రామపంచాయతీ భవనంలో బంధించి పోలీసులకు అప్పగించారు. బాధితులు పైళ్ళ సతీష్ ,మహాలక్ష్మి దంపతులు, గ్రామస్తుల తెలిపిన వివరాలప్రకారం ఈనెల 25న జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలానికి చెందిన మొదటగా కళ్లెం విజయ్ గ్రామంలో సంచరిస్తూ తాను ఆంజనేయ స్వామి భక్తునని చెప్పి ప్రతి ఇంటికి వెళ్లి కానుకలు ( డబ్బులు) అడుగుతూ మాయమాటలతో అందినకాడికి డబ్బులు వసూలు చేశారు.

ఈ క్రమంలో గ్రామానికి చెందిన పైళ్ళ సతీష్ ఇంటికి వెళ్లి సంతానం లేని వారు ఉన్నారా ..? అని అడిగి వారి పరిస్థితిని ఆసరుగా చేసుకొని కన్నె స్వాములతో పూజలు చేస్తే సంతానం కలుగుతుందని అంటూ బొట్లు పెట్టి డబ్బులు వసూలు చేశారు.



కేవలం 500 రూపాయలు ఇచ్చినట్టుగా నాకు గుర్తుందని... బొట్టు పెట్టగానే తాను మత్తులోకి వెళ్లి పోయానని, ఆ తర్వాత ఏం జరిగిందో నాకు గుర్తు లేదని బాధితుడు సతీష్ తెలిపారు.

ప్రత్యేక పూజలు చేయాలని బాధితుడికి ఈనెల 25న చెప్పి ప్రత్యేక పూజల కోసం బాధితునితో 11,000 రూ.. ఫోన్ పే ద్వారా కుదుర్చుకొని శనివారం మరొకసారి తన ఇద్దరు తమ్ముళ్లు అయినటువంటి కళ్లెం జీవన్ లాల్, కళ్లెం కృష్ణ లతో కలిసి స్వాముల వేషాలతో కళ్లెం విజయ్ పనకబండ గ్రామానికి చేరుకున్నారు..కానీ ఈసారి గ్రామస్తులు అప్రమత్తమై వారి అనుమానస్పద ప్రవర్తనను గమనించి ప్రశ్నించగా, వారు పొంతనలేని సమాధానాలు ఇచ్చారని గ్రామస్తులు, బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎవరి దగ్గర ఎన్ని డబ్బులు వసూలు చేశారు అని నిలదీయడంతో సతీష్ దగ్గర 700 రూపాయలు నగదు తోపాటు, ఫోన్ పే ద్వారా 1500 వసూలు చేశామని, ఈ క్రమంలోని గ్రామంలో పలుచోట్ల కానుకల పేరుతో 500, 1000 రూ..లను వసుళ్ళకు పాల్పడినట్టు నిజాన్ని ఒప్పుకున్నట్లు గ్రామస్తులు చెప్పారు.

దొంగ స్వాముల బండారం బయటపడటంతో గ్రామస్తులు దేశశుద్ధి చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో బంధించారు . గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ముగ్గురు దొంగ స్వాములను తమ అదుపులోకి తీసుకున్నారు. దొంగ స్వాముల చేతిలో మోసపోయిన బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు..

# బస్సు కోసం ధర్నాకు దిగిన అఖిలపక్షం

**ముత్తిరెడ్డిగూడెం ప్రధాన రహదారిపై ధర్నా**

**మండల కేంద్రానికి ,నియోజవర్గ కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నాం అంటున్న స్థానికులు**

**మోటకొండూరు,ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో రాయగిరి మోత్కూర్ ప్రధాన రహదారిపై అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మోట కొండూర్ మండల అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ నూతన మోటకొండూరు మండలం ఏర్పడి ఆరు సంవత్సరాలు కావస్తున్న నేటికీ రవాణా సౌకర్యం లేకపోవడం ప్రజలు చాలా ఇబ్బంది గురవుతున్నారనీ అన్నారు.మండలానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో చాడా రెవిన్యూ పరిధిలో ముత్తిరెడ్డిగూడెం కొండాపురం నాంచారి పేట కదిరేనిగూడెం కాటేపల్లి గ్రామ ప్రజలు బస్సు సౌకర్యం లేక వృద్ధులు వికలాంగులు విద్యార్థిని విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారనీ అన్నారు .గతంలో నలగొండ వయా మోటకొండూరు నుండి ఆలేరుకు బస్సు నడిచేది అది ఇప్పుడు నడవడం లేదు దీనిపై స్థానిక ఎమ్మెల్యే కి ఆర్టీసీ అధికారులకు ,డిఎం కి ఆర్ఎం కి ఎన్నోసార్లు విన్నవించడం జరిగింది . కాని ఫలితం లేదని అన్నారు. నియోజకవర్గ కేంద్రానికి వెళ్లడానికి రాయగిరి నుండి తిరిగి వెళ్లాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టీ తక్షణమే బస్సును పునః ప్రారంభించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బి ఎస్పీ జిల్లా ఇన్చార్జి గంధ మల్ల లింగస్వామి,బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈరగాని



శ్రీనివాస్ గౌడ్ , బి అర్ ఎస్ ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ కార్యదర్శి గందమల్ల పాండు, బొడిగ భాస్కర్ గౌడ్ భవన నిర్మాణ కార్మికులు విసం అంజయ్య, బోడ అంజయ్య, బి అర్ ఎస్ యువజన నాయకులు గజ్జెల్లి స్వామి, సకినాల రవి ,కాటిక సత్తయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్టిగల ఉప్పలయ్య ,ఆడేపు బిక్షపతి, గంధమల్ల సందీప్, గంధమల్ల యాదగిరి ,కిష్టయ్య. ఆడెపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు..



**బిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్**

# రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుంది

**రామన్నపేట, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** ఎల్కతుర్తిలో జరగబోతున్న రజతోత్సవ సభ చరిత్రలో నిలిచి పోతుందని ఉద్యమ పార్టీగా మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ప్రజల ఇబ్బందులను చూసి ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడి తెలంగాణాను సాధించారని, రజతోత్సవ సభ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పతనం ప్రారంభమవు తుందని బియరీ జిల్లా నాయకులు ఎస్కె చాంద్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయిందని, పార్టీలకు అతీతంగా సభకు వచ్చేందుకు ప్రజలు కదం తొక్కుతున్నారని దాన్ని కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారు.

ఎల్కతుర్తిలో సభలో కేసీఆర్ మాటలు వినేందుకు యావత్ తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్దంగా ఉన్నారని ప్రజలకు భయపడి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పాలన రావాలని కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ విజయం తథ్యమని ఈ వరంగల్ సభలో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తారని రెండు పర్యాయాలు సీఎంగా ఉన్న కేసీఆర్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపాడనీ మండల కేంద్రం నుండి అన్ని గ్రామాలలోని పార్టీ శ్రేణులు అందరూ భారీ ఎత్తున వరంగల్ సభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ కోరారు

# మేడే ఉత్సవాలును జయప్రదం చేయండి : సిఐటియు

**వలిగొండ, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను ఘనంగా జరుపుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో సిఐటియు వలిగొండ మండల జనరల్ బాడీ సమావేశం కొండ నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు రోజుకు 12 గంటల పని విధానం వద్దని తమ ప్రాణాలు బలి ఇచ్చి 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న రోజు మే డే అని అన్నారు. అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని వక్రీకరిస్తూ కార్మికుల చేత మెట్టి చేయిస్తున్నాయని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్ట సవరణలు తీసుకువచ్చి



సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, కార్మికులకు పనికి తగ్గ వేతనం అడిగే వీలు లేకుండా నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికుల గొంతు నొక్కి పడుతున్నాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న పని గంటల విధానాన్ని రద్దు చేయడం ప్రభుత్వానికి సిగ్గు చేటని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చేసేంతవరకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన పట్టణ కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాధారపు మల్లేశం, హమాలీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జన్ని జంగయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి ఎల్లమయ్య, మండల కార్యదర్శి రాములు, వ్యవసాయం మార్కెట్ హమాలి కార్మిక సంఘం నాయకులు నరసింహ, వలయ్య, సిఐటియు మండల నాయకులు రాములు, సత్తయ్య, అంజయ్య, జనార్ధన్, మల్లేశం, వెంకటేశం, ఎల్లయ్య, వీరస్వామి, రాములు, రేణుక, కృష్ణవేణి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుంచి మోత్కూరుకు నైట్ హాల్ట్ నడిపించాలి

**మోత్కూరు, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ నుంచి రాత్రి 9 గంటలకు ఎక్స్ ప్రెస్ బస్సు బయలు దేరి మోత్కూరు వరకు నైట్ హాల్ట్ నడిపించాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యని రాజు, మామిడాల యాకేష్ లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నాడు ఈ మేరకు యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు, యాకేష్ లు మాట్లాడుతూ మోత్కూరు నుండి రాజధాని అయినా హైదరాబాద్ కు ప్రజలు వివిధ వ్యాపారాల వర్గాలు ప్రతినిత్యం వెళ్తుంటారని ...అక్కడి నుంచి మోత్కూరు కు రావాలంటే రాత్రి 7:30ని...ఉప్పల్ నుంచి



మోత్కూరు రూట్ లో బస్సులన్ని వెళ్లి పోతుంటాయని తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు .మోత్కూరులో రూట్ లలో తొర్రూరు డిపో ఎక్కువగా బస్సులు నడిపిస్తుందని...ఆ బస్సులు మోత్కూరుకు వచ్చేసరికీ బస్సులు కిక్కిరిసిపోయి వస్తున్నాయన్నారు.ప్రజల ఇబ్బందులు దృష్ట్యా హైదరాబాద్ నుంచి మోత్కూరు రూట్ లో ప్రధానంగా నైట్ హాల్ట్ బస్సును నడిపించి. ఈ బస్సు తిరిగి ఉదయం 4 గం..లకు బయలు దేరే విధంగా డి.ఎం మురళి కృష్ణ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో నైట్ హాల్ట్ బస్సును వేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రాజు, యాకేశ్ లు తెలిపారు.

# నేడు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుక సభను విజయవంతం చేయాలి

**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి**

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కేవెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి మాట్లాడుతూ..నేడు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి పల్లె, ప్రతి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు, విద్యార్థి,యువత సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు, తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షతో కెసిఆర్ నాయకత్వంలో 2001 ఏప్రిల్ లో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి, తెలంగాణ పౌరులను, రాజకీయ నాయకులను, విద్యార్థులను, వివిధ పార్టీ నాయకులు, ఉద్యోగస్తులను వివిధ కుల, సంఘాలను న్యాయ వాదులను, సబ్బండ వర్గాలను ఏకతాటిపై తెచ్చి ఎన్నో అడ్డంకులు



ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన కేసీఆర్ కు అండగా ఉండాల్సిన సమయం ఇది. తెలంగాణ రాష్ట్రం సాధించిన అనంతరం పది సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో కెసిఆర్ దూర దృష్టి తో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించారు. 14 ఏళ్ళు ఉద్యమ ప్రస్థానం, 10 ఏళ్లు అధికారం, తదనంతరం ప్రస్తుతం ప్రతిపక్షం పాత్రలో లోను తెలంగాణ ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం. బిఆర్ఎస్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజలకు పిలుపునిచారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ప్రజలకు సరియైన సంక్షేమ ఫలాలు అందడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని వీటిని అన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని వారు అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు ప్రతి ఒక్కరికి ఇవ్వాలి

**మోత్కూరు, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని భా.జ.పా మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శనివారం మండల కేంద్రంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరు మీద నిజమైన లబ్ధిదారులను కాకుండా తమ కార్య



కర్తలకు ఇచ్చే విధంగా కుట్ర జరుగుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు గుడిసె లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ,రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం గూడు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయకుండా కుట్రలు చేయడం ఏంటని ప్రశ్నించారు. నిజమైన లబ్ధిదారులు కాకుండా కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్న నాయకులకే ఇండ్లు మంజూరు చేస్తే బా.జ.పా.ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు.






# నేడు జరిగే రజితోత్సవ మహాసభకు వేలాదిగా తరలిరండి : నానమాల

**వలిగొండ, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** నేడు జరిగే బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభను విజయవంతం చేయడానికి వెల్వర్తి గ్రామం తో పాటు మండల వ్యాప్తంగా వేలాదిగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తెలంగాణ అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల పరిధిలోని వెల్వర్తి గ్రామ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ నానమాల ఉప్పలయ్య పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం గ్రామంలో రజితోత్సవ మహాసభ ఆహ్వాన పోస్టర్లను విడుదల చేసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందని ఆయన విమర్శించారు. పార్టీలకతీతంగా రజితోత్సవ మహాసభను జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మల్లం నరేష్ గౌడ్, చెవ్వ వెంకటేశం, కూచుమల్ల నాగేష్, పిట్టల కుమార్, పరకాల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# కారు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

**వలిగొండ, ఏప్రిల్ 26 (వార్తా వేదిక సూర్య):** కారు అదుపుతప్పి పల్టీ కొట్టిన ఘటనలో యువకునికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండల పరిధిలోని నరసాపురం గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా శెనిగపురం కు చెందిన భూక్యా సతీష్ (20) ఇంటి నుండి కారులో హైదరాబాద్ కు వెళుతుండగా నరసాపురం సమీపంలోని మూల మలువు వద్ద కారు అదుపు తప్పి కల్వర్టు పైనుండి గుంతలో పడి పల్టీలు కొట్టడంతో సతీష్ కారులో



నుండి కింద పడిపోయాడు. కిందపడిపోయిన సతీష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన గ్రామస్తులు 108కు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రున్ని వైద్యం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు.

# ఘనంగా అన్వర్ అలీ జాహేద వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్

**నారాయణపురం, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** హైదారాబాద్ అత్తాపూర్ నగరానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి,ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మహ్మద్ అన్వర్ అలీ మహ్మద్ జాహేద వివాహ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.నూతన వధూవరుల లాగా పూలదండలు మార్చుకున్నారు.అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి కేకు కట్ చేయడం జరిగింది.ఈ వివాహ వార్షికోత్సవ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్న మహ్మద్ అన్వర్ అలీ జాహేద దంపతులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ యూసుఫ్,మహ్మద్ జానీ,మహ్మద్ అంజత్, అజ్జు, అహ్మద్, అక్రం,అలాస్, అఫ్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 27/04/2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 32,33,355/-**

**శ్రీ స్వామి వారికి 1800 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 90,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,79,450/- |
| కైంకర్యములు | - | Nill |
| సుప్రభాతం. | - | 16,800/- |
| బ్రేక్ దర్శనం. | - | 3,46,500/- |
| వ్రతాలు | - | 1,69,600/- |
| వాహన పూజలు | - | 12,400/- |
| VIP దర్శనం | - | 5,40,000/- |
| ప్రచారశాఖ | - | 25,330/- |
| పాతగుట్ట | - | 32,860/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,82,500/- |
| యాదఋషి నిలయం | - | 1,10,182/- |
| సువర్ణ పుష్పార్చన | - | 83,000/- |
| శివాలయం | - | 11,500/- |
| శాశ్వత పూజలు. | - | 27,500/- |
| పుష్కరణి | - | 1500 /- |
| ప్రసాదవిక్రయం | - | 11,64,240/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 19,693/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 20,000/- |
| ఇతరములు | - | Nill |






# జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే మహాధర్నాను పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు దాసరి పాండు అన్నారు. సిపిఎం పార్టీ ఆత్మకూరు మండల కమిటీ సమావేశం రచ్చ గోవర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ పార్టీలు మారినా పాలకులు మారిన ప్రజల సమస్యలు పరిష్కారం కావడంలేదని గ్రామాల్లో స్థానికంగా రోడ్లు భవనాలు వ్యక్తిగతమైన సమస్యలు అన్ని రకాల పెన్షన్లు రేషన్ కార్డులు లేక ఏళ్ల తరబడిగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రేషన్ కార్డులు పెన్షన్లు ఇస్తామని చెప్పిన ఏ ఒక్కటి ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన ఉంటుందని రేషన్ కార్డులు పెన్షన్లు అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని అధికారంలోకి వచ్చి సంవత్సరం పైబడుతున్న నేటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని కేవలం ఉచిత బస్సు అమలు చేస్తూ అసంపూర్తిగా కొన్ని సంక్షేమ పథకాలు ఉన్నాయని గత ప్రభుత్వం లాగానే పెట్టుబడుదారి కార్పొరేట్ విధానాలు అమలు చేస్తున్నదని పేదల సంక్షేమాన్ని పేద



మద్దతు ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని చిత్తశుద్ధితో పెండింగ్లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ మండల కార్యదర్శి వేముల బిక్షం తుమ్మల సత్యనారాయణ రెడ్డి మల్లెల శ్రీశైలం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయం

**మోత్కూరు, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయమని లిఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి సోమయ్య అన్నారు. శనివారం సాయంత్రం పెహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పర్యాటాకులకు వారి ఆత్మ శాంతి కోసం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో క్రోవత్తుల తో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి,పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయక పర్యాటాకులపై ఉగ్రవాదులు దాడి చేయడం పిరికి పందచర్య అని పేర్కొన్నారు అమాయక ప్రజలపైఉగ్రవాదులు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, బుక్క విశ్వనాథం రమేష్, బండారు ప్రసాద్ ,గుజ్జ సోమనర్సయ్య, గౌరు శ్రీనివాస్ గుప్తా, అనంతుల వెంకటేశ్వర్లు, మురారిశెట్టి శ్రీధర్, అనంతుల అశోక్,గందే రంగయ్య,వీరవెల్లి ప్రవీణ్ కుమార్ ,మురారి శెట్టి అనిల్, సోమ మనీ, సోమ హరికృష్ణ ,బుక్క కమలాకర్ ,గౌరు అరుణ్, గుండా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# నిబంధనలకు లోబడే ప్రహరీ గోడ నిర్మాణం..

## - పోస్టల్ ఎస్పీ ఎల్ వి.మురళి కుమార్

**సంగారెడ్డి, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి బైపాస్ రోడ్డులో వున్న తపాలా శాఖ కు చెందిన రెండెకరాల స్థలంలో నిబంధనలకు లోబడే ప్రహరీ గోడ నిర్మిస్తున్నామని సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్ తెలిపారు. శనివారం నాడు ప్రహరీ గోడ నిర్మిస్తున్న క్రమంలో మాజీ కౌన్సిలర్ నాగరాజు అధ్వర్యంలో కొందరు మధురానగర్ కాలనీవాసులు రాకపోకలకు తమకు రోడ్డును వదలాలని నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోస్టల్ ఎస్పీ తో వారు వాదనకు దిగారు. గతంలోనే పోస్టల్ డిపార్ట్ మెంట్ ఇక్కడ రెండు ఎకరాల పైన భూమిని కొనుగోలు చేసిందని చెప్పారు. అన్ని అనుమతులు తీసుకొనే ప్రహరీ గోడ నిర్మాణ పనులను పోస్టల్ డిపార్ట్ మెంట్ కు చెందిన స్వంత స్థలంలోనే నిర్మాణ పనులను చేపట్టినట్లు ఎస్పీ వివరించారు. పై నుండి వున్న ఆదేశాల మేరకు ఒక్క ఇంచ్ భూమి కూడా వదిలే ప్రసక్తే లేదని పోస్టల్ ఎస్పీ పేర్కొన్నారు.

కాలనీవాసులకు సౌకర్యంగా రోడ్డు గురించి జిల్లా కలెక్టర్తో అనుమతి పత్రం తీసుకోవాలని రావాలని పోస్టల్ ఎస్పీ సూచించారు. కాగా ఇట్టి స్థలంలో చేపట్టిన నిర్మాణ పనులను పలుమార్లు స్థానికులు అడ్డుకొని గొడవకు దిగారు. ప్రస్తుతం ఇక్కడి స్థలం కోట్లల్లో విలువ చేస్తుండడంతో పోస్టల్ డిపార్ట్మెంట్ కూడా ఏ మాత్రం వెనకడుగు వేయకుండా విలువైన భూమిని కబ్జాకు గురికాకుండా త్వరితగతిన నిర్మాణ పనులను వేగ వంతంగా ముమ్మరంగా చేపడుతున్నారు.

ఈ కార్యక్రమంలో పోస్ట మాస్టర్ సాయిలు, యూనియన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, శివశంకర్, పోస్ట మ్యాన్లు తదితరులు పాల్గొన్నారు.



# కాశ్మీర్ ఉగ్రదాడిని నిరసిస్తూ సిపిఎం కొవ్వత్తుల ప్రదర్శన

**రామన్నపేట, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** కాశ్మీర్ పహాలగన్ లో యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ మునిపంపులలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరులకు నివాళులర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కాశ్మీర్ లో భారతీయులపై కాల్పులు జరిపి ఉగ్రదాడి జరిపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని.మతం పేరుతో మారణాహెూమం చేస్తున్న ఉగ్రవాదాన్ని దేశ ప్రజలంతా సంఘటితంగా తిప్పి కొట్టాలని అన్నారు.దాడిపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు.దేశ భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్,జంపాల అండాలు ల్,శాఖ కార్యదర్శి నోముల రమేష్, నాయకులు బూడిద బిక్షం,పులిపలుపుల నాగార్జున,కుక్కడుపు స్వామీ, అప్పం సురేందర్, శిరీషాల యాదగిరి, జోగుల ధనలక్ష్మి,తాళ్లపల్లి హేమలత, ఎడ్ల ధనమ్మ, బొడ్డుపల్లి సంధ్య,పోగుల ఉపేందర్,బత్తిని సందీప్,బూడిద మధు, పల్లె బాలకృష్ణ, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థి సర్జరీకి ఆర్థిక సాయానికి వేడుకోలు

**మోత్కూరు, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):**



మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన నిరుపేర విద్యార్థి పొన్నెబోయిన సాయి తేజ ముక్కులోని కండరాలు పెరుగుదల కారణంగా శ్వాసలో త్రీవఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రాణాపాయ స్థితిలో చికిత్స కొరకు ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ముక్కు నుండి నిరంతరం కారడం వంటి లక్షణాల నేపథ్యంలో ఇటీవల హైదరాబాద్లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నప్పటికీ పూర్తి ప్రయోజనం కలగకపోవడంతో మరోసారి సర్జరీ అవసరమైందని సాయి తేజ తల్లిదండ్రులు పద్మ, కృష్ణ తెలిపారు. నిరుపేద కుటుంబమైన తమ కుమారుడు సాయి తేజ వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని మన మోత్కూరు వాట్సాప్ గ్రూప్ను ఆశ్రయించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాయి తేజ ప్రస్తుతం నల్లగొండ జిల్లా కేంద్రంలో సిద్ధార్థ కళాశాలలో డిప్లమా ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. సాయితేజ వైద్యానికి మానవ దృక్పథంతో ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించాలని "వార్త వేదిక దినపత్రిక "కోరుతుంది..

# ఘనంగా మైలర్దేవ్పల్లిలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

## - పూర్వవైభవం తిరిగి తీసుకురాగలమని ఆశాభావం వ్యక్తం చేసిన ఎస్. వెంకటేష్

**మైలర్దేవ్పల్లి, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** భారతీయ రాష్ట్ర సమితి పూర్వ వైభవం తిరిగి రానుందని మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ ఓల్డ్ కర్నూల్ రోడ్ శ్రీ రామ్ నగర్ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం డివిజన్ సీనియర్ నాయకుడు కొంపల్లి జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకం. మైలర్ దేవ్ పల్లి డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న బలాన్ని మరింత పెంచే విధంగా పనిచేస్తాం. ప్రజల అభివృద్ధే మా లక్ష్యం అని తెలిపారు. అలాగే, పార్టీ కార్యకర్తల ఐక్యత, నిబద్ధతపై ప్రశంసలు కురిపించారు.



ఇటీవల రేపు రజతోత్సవ సభను జయప్రదం చేయాలనే లక్ష్యంతో, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఎస్.వెంకటేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యకర్తల్లో జోష్ మరియు ఉత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్ , సోమ శ్రీనివాస్ గుప్తా , రఘు యాదవ్, సూర్యం, రాజు, అనిల్, అరుణ, భూదేవి, దుర్గేష్, భాస్కర్, సలీం, వెంకట్ రామ్, తదితరులు పాల్గొన్నారు.

# బంపర్ జోన్లో అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్ పనులు నిలిపివేయాలి

**మోత్కూరు, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గల పెద్ద చెరువు బఫర్ జోన్ లో నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలని కోరుతూ జిల్లా పరిపాలన అధికారి ( ఏ.ఓ. )జగన్ మోహన్ ప్రసాద్ కు ప్రజాసంఘాల వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ బఫర్ జోన్ లో ఉన్నదని, రెవిన్యూ శాఖ మున్సిపల్ కార్యాలయాల సర్వే చేసి ఏలాంటి



అనుమతులు ఇవ్వలేదన్నారు. సెల్ టవర్ నిర్మాణానికి ట్రాన్స్ కో..,ఇరిగేషన్ శాఖ మున్సిపల్ శాఖ వారు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్నా ఈ సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపి వేయకపోతే ప్రజా సంఘాల నుంచి హైడ్రా కమీషనర్ దృష్టికి తెలియజేస్తామన్నారు. అప్పటికీ ఈ టవర్ నిర్మాణం అపకపోతే ధర్నాలు, నిరసనలతో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, ఏ. ఐ.ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, బద్రు అనిల్ , జగన్ తదితరులు పాల్గోన్నారు.

# సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలో శశిధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**మోటకొండూరు,ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):**మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామ వాస్తవ్యులు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ




వెంకట్ రాంరెడ్డి వారి కుమారుడు శశిధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాయగిరి సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలోని అనాధ వృద్ధుల మధ్య తమ కుమారుడి పుట్టిన రోజు జరుపుకొని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి శ్వేతా రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# పలు కాలనీ వాసులు కొవ్వొత్తులతో ర్యాలీ

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** నాగోల్ డివిజన్ లోని సాయి నారాయణ కాలని, శివపురి కాలని, శ్రీనివాస కాలని, సహదేవసింగ్ నగర్ (JAC) ఆధ్వర్యంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల చేతుల్లో అసువులు బాసిన హిందూ సోదరులకు సంతాపం తెలుపుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాలని వాసులు మాట్లాడుతూ ఇది చాల దురదృష్టకరము, కేవలం హిందులను మాత్రమే టార్గెట్ చేసారు. ఇలాంటి సంఘటనలు ముందు ముందు జరగకుండా ఉండాలంటే హిందువులంతా ఐక్యమత్య



ముతో ఉండాలి అని కాలని వాసులు మాట్లాడడం జరిగింది.

# పెహల్గాం ఉగ్రవాదులపై జరిగిన దాడిలను తీవ్రంగా ఖండిస్తున్నాను

## - ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** జమ్ము కాశ్మీర్లోని పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానుషమని సికింద్రాబాద్ శాసనభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాప సూచకంగా శనివారం సితాఫలమండీలో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న పద్మారావు గౌడ్




ఈ సందర్భంగా మాట్లాడతూ ఉగ్రవాదుల దాడులను ఖండించాల్సి ఉందని, వారికీ తగిన గుణ పాఠం నేర్పాల్సి ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డాక్టర్ హేమ సామల, కంది శైలజ శ్రీకాంత్ ,రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నేతలు రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన రాచకొండ వెంకట నర్సమ్మ గౌడ్ శనివారం నాడు అకాల మృతి చెందింది... నిరుపేద కుటుంబానికి చెందిన నర్సమ్మ మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ



గ్రామశాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి..2000 రూ.. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ మండల నాయకులు తండు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కత్తులతో బెదిరించి చోరీ చేసిన ఆరుగురి అరెస్టు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ఇంట్లోకి చొరబడి బంగారు, వెండి, నగదు ఎత్తుకెళ్లిన ఆరుగురు నిందితులను రాజేంద్రనగర్ పోలీసులు చేధించారు. నేరం జరిగిన నాలుగు రోజుల్లోనే పక్కా దర్యాప్తు పూర్తి చేసి నిందితులను అదుపులోకి తీసుకోని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. శనివారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. వివరాల ప్రకారం ఈ నెల 21వ తేదీన సన్సిటీ పీఅండ్టీ కాలనీలో నివాసం ఉంటున్న మహ్మద్ షకీర్ ఆలీ ఇంట్లోకి గుర్తు తెలియని నలుగురు నిందితులు తలుపు తట్టి, బలవంతంగా ఇంట్లోకి చొరడి అతడిని, భార్యను కత్తితో బెదిరించారు. నిందితులు అల్మారాను పగలగొట్ట బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదును, రెండు మొబైల్ ఫోన్లను దోచుకోని పారిపోయారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో మైలార్దేవ్పల్లికి చెందిన జిబ్రాన్ బిన్ జాబర్, కార్వాన్కు చెందిన మొహమ్మద్ అకీల్, హూమాయన్నగర్కు చెందిన మొహమ్మద్ ఫసియుద్దీన్, వట్టేపల్లికి చెందిన సోహైల్ షాఖాన్, సైఫీ కాలనీకి చెందిన మొహమ్మద్ అబ్దుల్ రబీ జావీద్, కలపత్తర్కు చెందిన మొహమ్మద్ షబ్బీర్లుగా గుర్తించారు. జిబ్రాన్ బిన్ జాబర్ బాధితులకు బంధువు కావడంతో అతడికి ఇంట్లో ఎక్కడెక్కడ ఏమి ఉంటాయో అన్ని తెలిసు. అతను ఒక ప్రణాళికను రూపొందించి ఇతర నిందుతులతో కుట్ర పన్నాడన్నారు. నేరం అమలు చేయడానికి ఆయుధాలు, తప్పించుకునే వాహనాన్ని ఏర్పాటు చేశాడన్నారు. నేరం చేయడానికి ఉపయోగించిన రెండు కత్తులు, రెండు ఫోన్లు, ఒక తెల్ల స్విఫ్ట్ డిజైర్



కారుల, బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించామన్నారు. సాధారణ పరిచయస్తులు లేదా దీర్ఘకాల బంధువులతో వ్యక్తిగత లేదా ఆర్థిక వివరాలను పంచుకోవడం మానుకోవాలన్నారు.

ఇంట్లో పెద్ద మొత్తంలో నగదు లేదా విలువైన వస్తువులను నిల్వ చేయ కుండా ఉండడం, సురక్షిత లాకర్లను ఉపయోగించాలన్నారు. ఇంటి వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాలను నియంత్రించేందుకు ప్రజలు సైతం బాధ్యతగా ఉండాలని డీసీపీ తెలిపారు.






# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య): నల్గొండ క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా మంజూరు అయిన 14,49,000 రూపాయల చెక్ లను తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ " పేద ప్రజల సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో అమలు అవుతున్నాయని ఆయన చెప్పారు. సీఎం ఆర్ ఎఫ్ పథకం చాలా ఉపయోగకరమైన పథకమని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా పేదప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు.అర్హులైన వారందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.



## ప్రమాదాల నివారణకు

# కాటమయ్య రక్షక కిట్ దోహదం

## - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ రూరల్,ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య): గౌడ కార్మికులు ప్రమాదాల భారీన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్ ఉపయోగపడుతుందని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శనివారం నకిరేకల్ పట్టణంలోని శకుంతల పంక్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ పరిధిలోని 500 గౌడ సోదరులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు..

# మహనీయుల ఆశయ సాధన కొరకే జన జాతర

## కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున వెల్లడి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య): దేశంలో అస్పృశ్యత అంటరానితనం, కుల వివక్షత సామాజిక దోపిడీ వంటి అసమానతులపై అక్షర యుద్ధం చేసినా యోధులు మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. ఈరోజు దొడ్డి కొమరయ్య భవనంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈనెల 28న సాయంత్రం ఐదు గంటలకు నల్లగొండ పెద్ద గడియారం సెంటర్లో జరిగే పూలే అంబేద్కర్ జన




జాతరలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆటపాట మాట కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మహనీయులు ఎదుర్కొన్న కుల వివక్షతలే వారిని శక్తివంతంగా తయారు చేశాయని, తాగే నీళ్ల వద్ద, చదువుకునే చదువు దగ్గర అవమానం ప్రారంభమై లెక్కకు దొరకని అంతరాలను చవి చూసి అవమానాలు ఎదుర్కొన్న చోటనే, హక్కులను సాధించుకోవాలనే దృఢ సంకల్పంతో, అంతరాలకు కారణమైన మూలాలను పెకిలించారని, ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలనకై పోరాడదాం అని తెలిపారు. సమ సమాజ స్థాపన ధ్యేయంగా సామాజిక పోరాటాలకు పదును పెడుతూ కుల వివక్షతలపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక ప్రజా సంఘాలు, నాయకులు, కవులు, కళాకారులు, మేధావులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు. ఈ జన జాతరలో ఉస్మానియా యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, తెలుగు అధ్యాపకురాలు ఎంజి యూనివర్సిటీ అనిత, మరియు సామాజిక ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. పట్టణ ప్రజలు కుటుంబాలతో సహా హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు. పత్రికా విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గాదె నరసింహ, సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : సిపిఎం

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 26 (వార్తా వేదిక సూర్య): కేతేపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించినటువంటి ధాన్యాన్ని, కొనుగోలు కేంద్రాలకు తరలించి, కొనుగోలు చేయకపోవడంతో, రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే కొనుగోలు వేగవంతం చేసి, కాంటాలు జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరియు కొనుగోలు చేసినటువంటి రైతులకు వెంటనే



బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, సిపిఎం మండల నాయకులు లకపాక రాజు, చెరుకు సత్య, చౌగోనే నాగయ్య, వీరబోయిన సౌడయ్య, శ్రీను మొదలగు వారు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన

# దుర్ఘటన ప్రతి ఒక్కరు ఖండించాలి



## - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య): జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన దుర్ఘటన ను ప్రతి ఒకరు తీవ్రంగా ఖండించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన స్థానికంగా మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో 28 మంది చనిపోయారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పిస్తున్నాము. ఇది కేవలం పర్యాటకులపై జరిగిన దాడి మాత్రమే కాదు, భారతదేశంపై జరిగిన దాడిగా భావించాలి.

మీడియా లో వస్తున్న కథనాల ప్రకారం హిందువుల మీద జరిగిన దాడిగా కాకుండా, కాశ్మీరీల మీద, మొత్తం దేశం మీద జరిగిన దాడిగా భావించాలి. ఇది పూర్తిగా నిఘా వర్గాల వైఫల్యము. కేంద్ర హోం శాఖ మంత్రి బాధ్యత వహించి జాతికి జవాబు చెప్పాలి. కొన్ని స్వార్థపరశక్తులు ఈ సంఘటనను రాజకీయ స్వార్థం కోసం, లబ్ధి కోసం మతం పరమైన కోణంలో విష ప్రచారం చేస్తున్నారు.

పర్యాటకుల ప్రాణాలను కాపాడడం కోసం కాల్పులు జరుపుతున్న తీవ్రవాదులను అడ్డగించిన కాశ్మీరీ యువకుడు సయ్యద్ ఆదిల్ హుస్సేన్ ప్రాణాలు కోల్పోయాడు. ప్రాణాలకు తెగించి తీవ్రవాదులను అడ్డుకోవడంతో మరింత ప్రాణం నష్టం కాకుండా ఆదిల్ హుస్సేన్ కాపాడాడు. అతని త్యాగం భారతదేశ పౌరులు మతాలకు అతీతంగా వ్యవహరిస్తారని ప్రపంచానికి చాటి చెప్పింది.

నోట్ల రద్దుతో, 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్లో తీవ్రవాదాన్ని మట్టు పెట్టామని హోంమంత్రి అమిత్ షా చెప్పిన దాంట్లో వాస్తవం లేదని ఈ సంఘటన తెలియజేస్తున్నది.

కాశ్మీర్‌లో నెలకొన్న సున్నిత పరిస్థితుల నేపథ్యంలో మతపరమైన వ్యాఖ్యానాలు చేయకుండా, నిష్పక్ష దర్యాప్తు జరిపి ఉగ్రవాదులను అరెస్ట్ చేయాలి. పుల్వామాలో జరిగిన బాంబు పేలుళ్ల కేసులో సరియైన దర్యాప్తు సరియైన దర్యాప్తు జరిపి, దోషులను శిక్షించి ఉంటే ప్రస్తుత సంఘటన జరిగి ఉండేది కాదు కదా. బిజెపి ప్రభుత్వం, అమిత్ షా రాజకీయ ప్రయోజనాలకు ఇస్తున్న ప్రాధాన్యత దేశ భద్రతకు ఇవ్వడం లేదు. కాశ్మీర్‌లో తీవ్రవాదానికి వ్యతిరేకంగా హిందూ, ముస్లిం అనే భేదం లేకుండా ఐక్యంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల నుండి తీవ్రవాదానికి ఇంత పెద్ద వ్యతిరేకత మొదటి సారి చూస్తున్నాము. ప్రభుత్వము, రాజకీయ పార్టీలు స్థానికుల నుండి తీవ్రవాదుల పైన వ్యక్తమవుతున్న అనుకూలంగా మలుచుకొని, తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి కృషి చేయాలి. కాశ్మీర్లో ఇంత పెద్ద దుర్ఘటన జరిగిన సమయంలో సైతము ప్రధానమంత్రి మోడీ బీహార్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొనడం తీవ్ర దిగ్భ్రాంతికర విషయము.

రాజకీయ స్వప్రయోజనాలు తప్ప, దేశ భద్రత పట్ల ప్రధానికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతున్నది.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : సీఐటీయూ

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 26 (వార్తా వేదిక సూర్య): కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం దేశవ్యాప్తంగా మే 20 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు పిలుపునిచ్చారు.

శనివారం నల్గొండ పట్టణం నెహ్రుగంజ్ లోని హమాలి ఆఫీస్ లో పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారులకు వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల ,మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన, పోరాటాలతో కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం అమలు చేస్తూ కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. 2025- 26 బడ్జెట్లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని, సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని అన్నారు. సామాన్యులపై భారాలు




మోపి కార్పొరేట్ గుర్తు పెట్టుబడిదారీ సంస్థలకు వేలకోట్ల రాయితీలు ప్రకటించిందని అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణారహితంగా అమలు చేస్తుందని అన్నారు.

కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెలికి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్స్ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని తెలిపారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1 పట్టణంలోని అన్ని రంగాల కార్మికులు తమ యూనియన్ జండాలు ఆవిష్కరించుకొని, మేడే అమరవీరుల స్ఫూర్తిని కొనసాగిస్తూ, మే 20 సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పట్టణ నాయకులు అవుట రవీందర్, నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఔరేశు మారయ్య, సభ్యులు రొడ్డ నాగరాజు, వీరబాబు, వెంకన్న, అంజయ్య, లింగస్వామి సందీప్, రాజు ,నరసింహ, ఎస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య): భూ భారతి చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

శనివారం నల్గొండ జిల్లా, పెద్ద అడిశర్లపల్లి మండల కేంద్రంలో భూ భారతి (భూమి హక్కుల చట్టం- 2025) పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు అవగాహన కల్పించారు.

భూమి ఉన్న రైతులు, లేని రైతులు సైతం భూ భారతి చట్టం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చట్టం ఇదివరకే అమల్లోకి వచ్చిందని, అయితే భూ భారతి పోర్టల్ మాత్రం జూన్ 2 నుంచి అమలులో కి రానుందని తెలిపారు. ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతిలో ఉన్నాయని, ధరణి పోర్టల్ లో రికార్డులను సవరించే అవకాశం లేదని, భూ భారతి లో రికార్డులను సవరణ చేసుకోవచ్చని తెలిపారు. భూములపై జరిగిన లావాదేవీలన్నింటిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న సంబంధిత గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో అందరికీ తెలిసేలా ప్రచురించడం జరుగుతుందని చెప్పారు. ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. మోఖా మీద ఉన్న ప్రతి రైతుకు భూమీ పై హక్కు కల్పించే బాధ్యత రెవెన్యూ శాఖదని ఆమె స్పష్టం చేశారు.భూ భారతిలో తప్పు చేస్తే ఉద్యోగులను ప్రభుత్వ సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగించే అధికారం చట్టంలో ఉందని వెల్లడించారు. అందువల్ల రైతులు భూ భారతి చట్టంపై ఎలాంటి



ఆపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దని అన్నారు. గతంలో సమస్య పరిష్కారం కాక పోయిన అన్యాయాలు జరిగినా భూ భారతిలో సవరించడం జరుగుతుందని తెలిపారు .

రెవెన్యూ అదనపు ఇంచార్జ్ కలెక్టర్ మరియు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ సమయంలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, తహసిల్దార్ ,ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాలు చుట్టూ తిరిగినప్పటికీ పనులు కాలేదని, భూ భారతిలో అలాంటి బాధ లేదని తెలిపారు. ధరణిలో రికార్డులు లేకుంటే సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు తహసిల్దార్ వద్దనే రికార్డులు ఉంటాయని తెలిపారు. భూ భారతిలో 80 శాతం సమస్యలను తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అవుతాయని, 10 శాతం ఆర్ డి ఓ ,10 శాతం జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించబడతాయని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగా భూదార్ కార్డును ఇవ్వడం జరుగుతుందని, రైతులు అందరూ భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి మాట్లాడుతూ



గతంలో సాధాబైనామా,పౌతి,మ్యుటేషన్ తదితర అన్నింటికీ రైతులు సమస్యలు ఎదుర్కొన్నారని, భూ భారతిలో అలాంటి ఇబ్బంది లేదని, కింది స్థాయిలో అన్యాయం జరిగితే పై స్థాయికి అప్పీల్ కు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.

అడిషనల్ ఎస్పీ మౌనిక మాట్లాడుతూ రైతుల భూములకు పోలీస్ తరఫున రక్షణ కల్పిస్తామన్నారు. ప్రతి గ్రామంలో పోలీసు అధికారిని నియమించడం జరిగిందని ,ఎవరైనా భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అందువలన రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ అందుబాటులోకి రానుందని, అందువల్ల రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వర రావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో చంద్రమౌళి, తదితరులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

# జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ఠ నిఘా, ప్రత్యేక బృందాలు ఏర్పాటు

## -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య): మీ ఇంటి పరిసరాల్లో,కాలనీల్లో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ముఖ్యం ముఖ్యమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు శనివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. అనుమానిత వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి,వెంటనే తగు సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కి అందించాలని కోరారు.వేసవి కాలం సెలవులు ప్రారంభం అయినవి పెళ్లి ముహుర్తాలు, మరియు వేసవి కాలం స్నేహితుల తో మరియు ఫ్యామిలీ మెంబర్స్ అంతా టూర్ ప్లాన్ చేస్తూ ఉంటారు. ఇదే అదునుగా దొంగతనాలకు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో దొంగతనాల నివారణకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ఠ నిఘా ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని అన్నారు.మీ ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకోవడం చాలా ముఖ్యమని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనాల నియంత్రణ జిల్లా ప్రజలు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించగలరని కోరారు.

ఇంటి బయట, డాబాలపైన పడుకునేవారు తమరి మెడలో నగలని జాగ్రత్తగా పెట్టుకోండి మరియు ఇంటిలో బంగారు ఆభరణాలు ఉంచకండి.

బసుల్లో ప్రయాణాలలో మీ బ్యాగ్ను మీ పైన ఉంచుకొని గట్టిగపట్టుకొని వెంట అంటిపెట్టుకోండి, గుర్తు తెలియని వ్యక్తులు తిను బండరాలు, కూల్డ్రింక్స్ లాంటివి ఇస్తే తినకండి తీసుకోకండి. మీరు ఊరికి వెళ్ళే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు మరియు బంగారం ఆభరణాలు పెట్టకండి వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్న చోట దాచుకోవడం ఉత్తమం.బీరువా తాళం



చెవులు బీరువా పైన కానీ, బీరువాలోని బట్టల క్రింద. ఇంట్లో పెట్టి వెళ్లవద్దు. వాహనాలను ఇంటి వద్దనే పార్క్ చేసి తాళం చెవులు వెంట తీసుకుని వెళ్తే మంచిది.

ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి గేటు బయట గొళ్ళెం పెట్టకండి.ఇళ్లకు నాసిరకం తాళాలు వాడొద్దు, తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలి.ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచండి. బయట గేటుకు లోపల నుంచి తాళం వేయండి.

బయటకు వెళ్ళేపుడు ఇంట్లో మరియు బయట లైట్ వేసి ఉంచండి. పేపర్ బాయ్ మరియు పాలు వేసే వాళ్లకు రావద్దని చెప్పండి. నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే నియమించుకోండి. మీరు ఊరికి వెళ్ళేటప్పుడు మీకు నమ్మకమైన వారికి అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వండి.ఊరికి వెళ్ళిన తర్వాత కూడా ఇంటి పక్క వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలి. బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్త. వీలైతే చీర కొంగుతో కవర్ చేసుకుంటే మంచిది. మీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉంది, భద్రత ఎక్కువగా ఉంటుంది. మీ ఇంటికి సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకుని డీవీకే రహస్య ప్రదేశాలలో భద్రపర్చుకోవాలి. మరియు మొబైల్ యాప్ ద్వారా సీసీకెమెరా దృశ్యాలు ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుంది. మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో సోషల్ మీడియాలో షేర్ చేయకండి.మీకు ఎవరిమీదైనా అనుమానం వస్తే వెంటనే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయండి అని కోరారు.

## ప్రభుత్వ అభివృద్ధిలో పాలుపంచుకునే

# కాంట్రాక్టర్లను రక్షించాలి

## బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు డివిఎన్ రెడ్డి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య): ప్రభుత్వ అభివృద్ధిలో పాలుపంచుకునే కాంట్రాక్టర్లను రక్షించాలని, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు డివిఎన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నల్గొండ సెంటర్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కాంట్రాక్టర్ల సమస్యలపై చర్చించాలని, వారి బిల్లులు చెల్లించడం జటిలంగా అయినాయని, జిల్లా మంత్రులైన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా అభివృద్ధిలో వివిధ పనులు చేసే కాంట్రాక్టర్లను రక్షించుకోవడంతోపాటు చిన్న కాంట్రాక్టర్లు రాష్ట్రం మొత్తంలో



మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లు ఆర్ అండ్ బి లో 100 కోట్లు ఇస్తే 22 వందల బిల్లులు క్లియర్ అవుతాయని, రోడ్ల మరమ్మతులకు ఐదు వేల నుంచి 20 లక్షల వరకు ఉన్నాయని, వాటిని వెంటనే ఇప్పించాలని, ముఖ్యమంత్రిని ఇతర మంత్రులను వేడుకుంటున్నామని అన్నారు. చిన్న కాంట్రాక్టర్ల బిల్లు ఇచ్చి వారికి తోడ్పాటు అందించాలని అన్నారు. కాంట్రాక్టర్లకు వర్క్ షాప్ ఏర్పాటు చేసి ఎంత డబ్బులు ఇస్తారో ఏమేమి పనులు చేయాలో నిర్ణయిస్తే పనులు చేసి ప్రభుత్వానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. రాష్ట్రంలో లక్ష మందికి కాంట్రాక్టర్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా మూడు లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని, వారిని రక్షించుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని, ఒక కాంట్రాక్టర్ ను తయారు చేయాలంటే కొన్ని సంవత్సరాలు పడుతుందని, డబ్బు ఎంతైనా తేవచ్చు అని వీరిని నేలకొరిగే లాగా చేయొద్దని కోరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన డివిఎన్ రెడ్డిని జిల్లా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఛైర్మన్ కృష్ణారావు, సిడిఐ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి కోశాధికారి సంతోష్ రెడ్డి నలగొండ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి రంగారావు,సత్యనారాయణ, మెదక్ జిల్లా బాధ్యులు సత్యమయ్య, కోకాపేట వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఎమ్మెల్సీ సత్యం అభినందన సభను విజయవంతం చేయాలి

**చౌటుప్పల్, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** మునుగోడులో ఈ నెల 27వ తేదీన పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందన సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య కోరారు. చౌటుప్పల్ లో శనివారం నిర్వహించిన పార్టీ మున్సిపల్ సమావేశంలో గాలయ్య మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి సిపిఐ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఈ అభినందన సభకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు. సామాన్య కుటుంబం నుండి ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయమని, అనేక సంవత్సరాలుగా ఆటుపోట్లను ఎదుర్కొంటూ, కష్టకాలంలో కూడా కమ్యూనిస్టు పార్టీకి అండగా ఉండడంతో పార్టీ నాయకత్వం గుర్తించి ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, నాయకులు ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, రొండి నరసింహ, కొండూరు వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నాయకులు యశిల్ గౌడ్ జన్మదిన వేడుకలు

### ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు సునీత, శేఖర్ రెడ్డి

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చెందిన బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి





శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మరియు డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు గ్రంథాలయ మాజీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేసే చాలు వాళ్ళతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకొని, జె వై జి ఫౌండేషన్ ద్వారా అనేకమంది యువకులను మరియు నిరుపేద కుటుంబాల చెందిన వారికి ఆర్థిక సహాయం చేస్తూ, పెండ్లిలకు సహాయం చేస్తూ ముందుకు వెళుతున్న యశిల్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

అదేవిధంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పలువురు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పట్టణ జిల్లా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ జెండా ఎగురవేసిన డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

**మైలర్ దేవ్ పల్లి 26 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, రజతోత్సవ భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపుల భగవాన్ దాస్ ఆధ్వర్యంలో మోహన్ రెడ్డి నగర్‌లో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరియు మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని, తెలంగాణ అభివృద్ధికి బి.ఆర్.ఎస్ పోషించిన పాత్రను గుర్తుచేశారు. ఈ సందర్భంగా యువ



నాయకులు అక్కెం రఘు యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, మైసీ రెడ్డి అరుణ్ ముదిరాజ్, భాస్కర్, చిరంజీవి, రవి, అశోక్ కురుమ, సోమ సందీప్, రత్నం, రామకృష్ణ, నాజీం, రాజు బుదేవి, సరిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ బలాన్ని ప్రదర్శిద్దాం

### - పట్లోళ్ల రూపా రెడ్డి పిలుపు

**గండిపేట్ (వార్త వేదిక సూర్య):** బహుజన ప్రజా సంక్షేమం కోసం కట్టుబడిన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నేడు జరగనున్న రజతోత్సవ సభ ఘనంగా నిర్వహించేందుకు సర్వసిద్ధత జరిగింది. ఈ సభను విజయవంతం చేయాలని మణికొండ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సభ బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ఉద్యమ జీవనాన్ని ప్రతిబింబిస్తుంది. పార్టీ సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ, భవిష్యత్తు దిశగా ముందడుగు వేయాలని సంకల్పిద్దాం అని ఆమె స్పష్టం చేశారు. పార్టీ నాయకత్వం ప్రజల కోసం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచే విధంగా సభ కార్యక్రమాలు ఉంటాయని ఆమె వివరించారు.



మహిళలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై తమ పాత్రను నిరూపించాల్సిన అవసరం ఉందని పట్లోళ్ల రూపా రెడ్డి పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు సభ విజయానికి పాటుపడాలని ఆమె కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ జయప్రదం చేయాలి

### - మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ రెడ్డి

**చౌటుప్పల్, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** రేపు వరంగల్లో జరగబోయే భారత రాష్ట్ర సమితి పార్టీ రజితోత్సవసభను జయప్రదం చేయాలని బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల మండల ముఖ్య నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అణిచివేత వేయబడుతున్న మన తెలంగాణలో శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు 27 ఏప్రిల్ 2001 లో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి ఎన్నో ఉద్యమాలు నడిపించి కేంద్ర ప్రభుత్వాన్ని మెడలువంచి 2014లో ప్రత్యేక తెలంగాణ కెసిఆర్ సారధ్యంలో సాధించుకున్నాం ఏర్పడిన తెలంగాణని బంగారు తెలంగాణ కావాలని ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ గారు తెలంగాణని అన్ని రంగాలలో దేశంలోనే అగ్ర బాగానా నిలిపినఘనత కేసిఆర్ గారిది కానీ నేడు ఆచరణ కానీ హామీలు ఆరు గ్యారెంటీలు 420 హామీలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు 15 నెలలు అయినా కూడా ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో విఫలం చేస్తూ అధికారం అంటే అవినీతి అనే చందంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాలలో దివాలా తీస్తుంది కావున ప్రజలందరినీ మేల్కొని మళ్లీ సారీ రావాలి కేసీఆర్ కావాలి అంటూ గ్రామ గ్రామాన రేపు ఉదయం 9 గంటలకు పార్టీ జెండాలను ఎగురవేసి బస్సులలో ప్రజలు ఉవ్వెత్తున బయలుదేరి వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ



రజతోత్సవసభ జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి గారు మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి గారు బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ యాట యోగానందం మాజీ కౌన్సిలర్ తాడూరి పరమేష్ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్ దేవాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి తోర్పునూరి మల్లేష్ గౌడ్ మునుకుంట్ల నరసింహ గౌడ్ మాజీ సర్పంచులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి పెద్దింటి చంద్రారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కొండ యాదగిరి సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి పబతి ఆంజనేయులు గౌడ్ చీమకండ్ల కిష్టయ్య సమిరెడ్డి జనార్ధన్ రెడ్డి సుర్వి విజయ్ గౌడ్ మాచర్ల కృష్ణ కడగంచి చలమందరాజు అనిల్ యాదవ్ బత్తుల సింహాచలం కంకల కృష్ణనాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 28న ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి

### - కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**ఆలేరు, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** శనివారం రోజున ఆలేరు పట్టణంలో ఈ నెల 28న ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ మహాధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం గారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న జరిగే జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు పేదలకు ఇల్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వెంటనే ప్రజల వ్యక్తిగత సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ఆలేరు పట్టణంలో

అనేక సమస్యలు పరిష్కారం కాకర పోవడం వలన అభివృద్ధి కొంటుపడిందని ఆలేరు రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని అదేవిధంగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా



అభివృద్ధి చేయాలని ఆలేరు పెద్దవాళ్లు బ్రిడ్జిని వెడల్పు చేయాలని ఇలా అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఐక్యంగా కదిరి 28 తారీకు రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు



లిమహా ధర్నాకు ముందు భువనగిరి సిపిఎం కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ నాయకులు మొరిగాడి రమేష్ చెన్న రాజేష్ ఘనగాని మల్లేష్ మోరిగాడి స్వరూప రచ్చ వజ్రమ్మ దుడక గణేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సమావేశం

**మర్రిగూడ, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** మండలంలోని శివన్నగూడెం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఆలయ నిర్మాణం, నిధుల సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకున్నారు. శివన్నగూడెం గ్రామంలో అపురూపంగా నిర్మాణం అవుతున్న ఈ ఆలయానికి వందల ఏండ్ల చరిత్ర కలిగినది. చుట్టు పక్క గ్రామాలకు సైతం ఈ ఆలయం ప్రసిద్ధిగాంచిన పురాతన ఆలయంగా కోరిన కోరికలు, జీవితంలో అభయం ఇచ్చే కోట్ల గూడెం ఆంజనేయ స్వామి ఆలయం చాలా ఏండ్ల నుండి నిర్మాణానికి నోచుకోలేదు. కొంతమంది శివన్నగూడ గ్రామానికి చెందిన పెద్దల నిర్ణయం మేరకు మరియు దేవాదాయ శాఖ వారి సహకారంతో నేడు ఆలయం రూపుదిద్దుకుంది. శివన్నగూడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టికి అతి చేరువలో ఉన్న ఈ ఆలయం, భవిష్యత్తులో టూరిస్టులకు అభయంగా నిలువనుంది. ఇప్పటివరకు ఆలయ నిర్మాణానికి 50 లక్షల వరకు నిర్మాణం జరిగింది. పూర్తి నిర్మాణానికి కావాల్సిన నిధుల కోసం సేకరించే కార్యాచరణని ఆలయ ప్రాంగణంలో చర్చించారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ మిడిమాలపు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మారేపెల్లి గిరిధారచార్యులు, కో కన్వీనర్స్ దాసరి గోపాల్, మాకం చెన్న కేశవులు, మంచికంటి రాజు కమిటీ



సభ్యులు మిడిమాలపు యాదగిరి రెడ్డి, మాకం గంగాధర్ నేత, మరియు గ్రామ పెద్దలు వంగాల రవీందర్ రెడ్డి, సంకబుడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.






## చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ ఆధ్వర్యంలో ఉగ్రదాడి ఘటనలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ

**చౌటుప్పల్, ఏప్రిల్ 26 (వార్త వేదిక సూర్య):** మతం మత్తులో పహల్‌గావ్‌లో 28 మంది టూరిస్టను చంపిన ఉగ్రవాదులను తీవ్రంగా శిక్షించాలని చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని చౌటుప్పల్ బస్టాండ్ నుండి తంగడపల్లి చౌరస్తా వరకు జాతీయ రహదారిపై శనివారం ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్ల మండల అధ్యక్షుడు తోర్పునూరి సాయిలు ఆధ్వర్యంలో కొవ్వతులతో ర్యాలీ నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్స్ సభ్యులు మాట్లాడుతూ ఇటువంటి చర్యలు మరోసారి పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్ సభ్యులు ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ యాదాద్రి భువనగిరి ఫోటోగ్రఫీ జిల్లా ఉపాధ్యక్షులు యజ్ఞమాచారి జిల్లా సహాయ కార్యదర్శి కాటంరాజు గౌడ్ మండల కోశాధికారి వనం రుషి. మండల సహాయ కార్యదర్శి రోషన్న గారి రాఘవేంద్ర గౌడ్, తూర్పునూరి మల్లేష్ గౌడ్ ఉడుగు రమేష్ గౌడ్ కందగట్ల కృష్ణ మెట్టు రామచంద్రారెడ్డి కత్తుల రవి బొడిగె ప్రభాకర్ కత్తుల ప్రవీణ్ ఇటుక మల్ల మహేందర్ నల్లంకి మహేష్ లక్కు సతీష్ శ్రీ వాసు బాబా మధు శివ డ్రోన్ శివకుమార్ చారి దేశగోని రాజు పల్లెర్ల సుజిక్ చేకూరి రాజు చిరుగుళ్ళ నవీన్ రుద్ర సంతోష్ తీరందాసు రమేష్ బోయ సంపత్ చెరుకు పవన్ బుంగ వంశీ పండు నిఖిల్ చారితదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన మార్కెట్ పాలకవర్గం

### రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు వినతి

**చౌటుప్పల్, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం సభ్యులు శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, మెమొంటో తో సన్మానించారు. మార్కెట్లో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. రైతుల సౌకర్యార్థం 40 వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకును నిర్మించాలని, మార్కెట్ కు ధాన్యం అధికంగా వస్తున్నందున ధాన్యం కుప్పలు పోసుకోవడం



కోసం ఉన్న సిసి నీ మరమ్మతు చేయడంతో పాటు అదనంగా సీసీ ని ఏర్పాటు చేయాలని, పాలకవర్గం, సిబ్బంది కోసం నూతన భవనం నిర్మించాలని, పాత భవనాన్ని రైతు విశ్రాంతి కోసం ఉపయోగించాలని, నూతన పనులకు అవసరమైన నిధులను మంజూరు చేయించాలని కోరుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు బోయ వెంకటేశం, కరంటోతు శంకర్, ఢిల్లీ చంద్రకళ, చప్పిడి సంజీవరెడ్డి, కాటేపల్లి నవీన్, ఎండి గౌస్ ఖాన్, చిమ్ముల వెంకట్ రెడ్డి, పబ్బు శ్రీకాంత్, మర్రి రాజిరెడ్డి, సుర్వి వెంకటేష్, దాచేపల్లి విజయ్, గజ్జల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# రోడ్డు ప్రమాదంలో తపాలా ఉద్యోగి తలకు తీవ్రగాయం

**-పరామర్శించిన పోస్టల్ ఎస్పి**



**సంగారెడ్డి,ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుచున్న పోస్టల్ ఉద్యోగి దిగ్వాల్ సబ్ పోస్ట్ మాస్టర్ ఆంజనేయులు కుటుంబాన్ని సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్ శనివారం నాడు సంగారెడ్డి గోకుల్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. శుక్రవారం నాడు దిగ్వాల్‌లో విధులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో నంది కంది దగ్గర అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో తపాలా ఉద్యోగి ఆంజనేయులు తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న పోస్టల్ ఎస్పీఐ సి యూ లో ఉన్న ఆంజనేయులు ఆరోగ్య పరిస్థితినీ గోకుల్ హాస్పిటల్ డాక్టర్ ని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని కోరారు.
ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పి ఓదార్చారు. అన్ని రకాలుగా సహాయక సహకారాలు వారి కుటుంబ సభ్యులకు అందిస్తామని పోస్టల్ ఎస్పీ తెలియజేశారు. ఎస్పీ వెంట డి పి ఏం శ్రీనివాస్ గౌడ్, శివ శంకర్ తదితరులున్నారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్తవాలే) పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (వార్త వేదిక సూర్య):** జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్తవాలే)



పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లాలోని మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుంగపిండి రమేష్ మాట్లాడుతూ, భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వారికి అన్ని రకాల సహాయక సహకారం అందించాలని, చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఉగ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుడికందుల తిరుపతి, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి రైమత్ ఖాన్, జిల్లా ఇన్చార్జి పులిపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి , గరిగే వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు భారతపు తిరుపతి, కన్నూరి కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్,ఏప్రిల్ 26 (వార్త వేదిక సూర్య):** ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో పలు డివిజన్ల నందు జెండా పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ జెండా పండుగ కు ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ రమణ కాలనీ వద్ద, బొమ్మల గుడి వద్ద, వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఏ టైప్ క్వాటర్స్ వద్ద, బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీ వద్ద,



ఎస్.కె.డీ.నగర్ వద్ద, లింగోజిగూడా డివిజన్ పరిధిలో లిబర్టీ కేఫ్ చౌరస్తా వద్ద జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ లో జరిగే సభను మన నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు,యువత పాల్గొన్నారు.

# వడ దెబ్బకు రైతు మృతి



**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 26 (వార్తా వేదిక సూర్య):** మిర్యాలగూడ మండలంలోని భాగ్యగోప సముద్రం తండా నందిపాడు గ్రామం లో రైతు అజ్మీర రాగ్య నాయక్ వడదెబ్బతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలి

**నార్సింగి మున్సిపాలిటీ నాయకులు విష్ణువర్ధన్**



**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు చరవగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ తెలిపారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని వరంగల్ కు భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసుగు చెందారని అందుకే ప్రత్యామ్నా యంగా బిఆర్ఎస్ ను గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ మేరకు కేసిఆర్ సారథ్యంలో తిరిగి ఎన్నికలకు సిద్ధం కావాలని ఎప్పుడూ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలన్నారు.

# పీజేటీఏయూని సందర్శించిన భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డా. జాట్

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్‌గా డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (డీఏఆర్ఈ) కార్యదర్శిగా నూతనంగా నియమితులైన డాక్టర్ ఎం.ఎల్. జాట్ శనివారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. పరిపాలనా భవనంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.హెచ్ విద్యాసాగర్, ఇతర విశ్వవిద్యాలయ అధికారులు, వివిధ విభాగాల సంచాలకులు పాల్గొన్నారు. పీజేటీఏయూ ఉపకులపతిగా గత ఆరు నెలల కాలంలో తాను తీసుకున్న చర్యల్ని జానయ్య వివరించారు. విశ్వవిద్యాలయ ప్రగతిని నెమరు వేసుకుంటూ భవిష్యత్ ప్రణాళికల్ని రూపొందించేందుకు విశ్వవిద్యాలయ వజ్రోత్సవాలని ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ ఉత్సవాలకి సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. ఎన్నో ఏళ్లుగా ఖాళీగా ఉన్న విశ్వవిద్యాలయ అధికారుల పదవులని భర్తీ చేశానన్నారు. కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా విశ్వవిద్యాలయ అధ్యాపక, పరిశోధన, విస్తరణ వ్యవస్థల్ని పునర్వ్యవస్థీకరిస్తున్నామని జానయ్య తెలిపారు. అదేవిధంగా పీహెచ్‌డీ పూర్తిచేసిన అభ్యర్థులకి రెండేళ్లపాటు విశ్వవిద్యాలయంలోనే పోస్ట్ డాక్టోరల్ అకడమిక్ అప్రెంటిస్ షిప్ అవకాశం కల్పిస్తున్నామని జానయ్య అన్నారు. ఈ



సమయంలో నెలకి 30 వేల రూపాయలు గౌరవ వేతనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే విశ్వవిద్యాలయంలోని వివిధ కోర్సుల ప్రవేశాలలో ఐదు శాతం సీట్లను విదేశీ విద్యార్థులకు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ విద్యనభ్యసించే వారిలో సుమారు 72 శాతం మంది బాలికలు ఉన్నారని అందుకు తగిన విధంగా వసతి గృహాలు మంజూరు చేయవలసిందిగా జానయ్య డీజీని కోరారు. అదేవిధంగా రాష్ట్ర విభజన తర్వాత కొన్ని అఖిల భారత సమన్వయ పరిశోధన ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ కు వెళ్లాయని అందువల్ల తెలంగాణకు కొత్త ప్రాజెక్టుల మంజూరు చేయవలసిందిగా జానయ్య కోరారు. ఒక ప్రతిష్టాత్మకమైన సంస్థకు నాయకత్వం వహించే అవకాశం వచ్చినందుకు ఉపకులపతిని, ఇతర అధికారుల్ని డైరెక్టర్ జనరల్ ఎం.ఎల్. జాట్ అభినందించారు. తెలంగాణ అనేక అంశాల్లో దేశంలో అగ్రగామిగా నిలుస్తోందని జాట్ అన్నారు. ముఖ్యంగా భూగర్భ జల నిల్వల్ని కాపాడుకుంటూనే వరి దిగుబడిలో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. ప్రస్తుతం సాగు పరంగా వస్తున్న కొత్త సవాళ్లని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి వివిధ సంస్థలు అన్ని సమన్వయంతో పనిచేయాలని జాట్ పిలుపునిచ్చారు.

దిగుబడితోపాటు మార్కెటింగ్, మారుతున్న వినియోగదారుల అభిరుచులు వంటి అంశాల్ని ఎదుర్కోవడానికి నూతన దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. మారుతున్న పరిస్థితుల్లో సామాజిక శాస్త్రాల నిపుణుల భాగస్వామ్యం పెరగాలన్నారు. అధ్యాపకులు, శాస్త్రవేత్తలు నిరంతరం కొత్త అంశాల్ని నేర్చుకుని తర్వాత తరాలకి అందించాలన్నారు. అందరూ సమన్వయంతో పని చేస్తూ రైతాంగం మోహంల్లో చిరునవ్వులు తీసుకురావడానికి కృషి చేయాలని జాట్ పిలుపునిచ్చారు. ఉపకులపతి ప్రస్తావించిన అంశాలకు సంబంధించి సాధ్యా సాధ్యాలు పరిశీలించి పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని D G జాట్ హామీ ఇచ్చారు.

# గోడవపడవద్దని చెప్పినందుకు బావమరిది బైక్‌కు నిప్పంటించిన బావ

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** అక్కతో గోడవ పడవద్దని బావను మందలించడంతో కక్షపెంచుకోని బావమరిది బైక్‌కు నిప్పటించిన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కార్వాన్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ ఖదీర్(45) ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ ఉంటున్నాడు. సులేమాన్‌నగర్‌కు చెందిన సమీనాసుల్తానాతో గత 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పెళ్లి జరిగిన నాటి నుంచి తాగుడుకు బానిసగా మారిన అబ్దుల్ ఖదీదర్ బార్యను భౌతికంగా, మానసికంగా వేధిస్తూ వస్తున్నాడు. ఈ నెల 21న భార్యభర్తల మధ్య గోడవ జరిగింది. సమీనా సుల్తానా తమ్ముడు సమద్‌ఖాన్ ఆమెజాన్ కంపెనీలో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. అక్క సంసారం



విషయంలో కార్వాన్‌లో ఉన్న బావ ఇంటికి వెళ్లి కుటుంబ పోషణలో భాగస్వామిగా ఉండాల్సిన మీరు జులాయిగా తిరుగుతూ అక్క సమీనా సుల్తానాను శారీరకంగా, మానసికంగా హింసించడం ఏమిటని ప్రశ్నించాడు. ఈ మేరకు కక్ష పెంచుకున్న అబ్దుల్ ఖదీర్ ఈ నెల 26వ తేదీ అర్ధరాత్రి సమయంలో సులేమాన్‌నగర్‌లో ఉన్న అతని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనంపై బాటిల్‌లో తెచ్చుకున్న పెట్రోల్ పోసి నిప్పంటించి పరారైయ్యాడు. కుటుంబ సభ్యులు కనిపిస్తే పెట్రోల్ పోసి నిప్పంటించే వాడని అబ్దుల్‌ఖదీర్ నుంచి తమ కుటుంబ సభ్యులకు ప్రమాదం ఉందని సమీనాసుల్తానా ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అనంతనాగ్ ఉగ్రదాడికి నిరసనగా ఆదర్శ కాలనీలో క్యాండిల్ ర్యాలీ

**దేశ భద్రతపై చైతన్యం కలిగించేందుకు ఆదర్శ కాలనీలో నినాదాలు**

**ఆక్రోశం కాంతి రూపంలో - అభయాంజనేయ ఆలయం వద్ద ప్రజల స్పందన**

**శాంతి కోసం దీపాల ర్యాలీ, హనుమాన్ చాలీసాతో భక్తి, ఉగ్రదాడికి కాంతి నిరసన**

**మైలర్‌దేవ్‌పల్లి 26 ఏప్రిల్ 26 (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ లోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఆదర్శ కాలనీలో, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో మూడవ వారం హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఇప్పటికే కొనసాగుతున్న పారాయణ కార్యక్రమానికి స్థానిక భక్తులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అదే విధంగా, జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గాం సమీప బైసారన్ లోయలో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి దేశ ప్రజల మనసులను కలిచివేసింది. ఈ దారుణ ఘటనపై తీవ్ర నిరసనగా ఆదర్శ కాలనీ నుండి భవన ఋషి కాలనీ, పద్మశాలిపురం, మధుభన్ కాలనీ మీదుగా తిరిగి అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈ సంఘటనపై దేశం మొత్తము ఆవేదన చెందుతోంది. అమాయక పర్యాటకులపై జరిగిన ఈ హత్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని



డిమాండ్ చేస్తున్నాము. దేశ భద్రతను కాపాడటానికి ప్రతి ఒక్కరం చైతన్యంతో ఉండాలి అని తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సందర్భంగా

# ప్రేమావతిపేటలో జెండా ఆవిష్కరణ



**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లోని ప్రేమావతిపేట్ గ్రామంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో జరిగింది. ఎస్.వెంకటేష్ చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ 25 ఏళ్ల రాజకీయ ప్రయాణం ప్రజల ఆశీర్వాదంతోనే సాధ్యమైందని, బీఆర్ఎస్ ఉద్యమ పరంపరలో ప్రతి కార్యకర్త పాత్ర విలువైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు అక్కేం రఘు యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, జగదీష్ నేత, గోల్కొండ లేవి రాజు, ఎడ్లకాడి చంద్రశేఖర్, గ్రామ అధ్యక్షుడు బర్ల సుమన్, కవ్వగూడెం జనార్దన్, గౌతమ్, గోల్కొండ శ్రీహరి, ఎడ్లకాడి అనిల్ కుమార్, నరేష్, కోడూరి రాజు, రాము, కృష్ణకాంత్, మైనారిటీ నాయకుడు మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో ఘనంగా ఉప్పల్ డిపో టీచర్స్ అసోసియేషన్(యుటిఎ) దశాబ్ది ఉత్సవాలు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 26(వార్త వేదిక సూర్య):** మేడిపల్లి ఎస్.వి.ఎం గ్రాండ్ హొటల్ లోని ఉప్పల్ డిపో టీచర్స్ అసోసియేషన్ (యుటిఎ) ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు మరియు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఖమ్మం వరంగల్ నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూరి మల్లారెడ్డి, మాజీ మేయర్ ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ జక్కా వెంకట రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఘట్కేసర్ మందా సంజీవా రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఫిర్జాదిగూడ ప్రసన్న లక్ష్మి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... మీకు ఉపాధ్యాయుల సమస్యలపై ఎ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా రానున్న విద్యా సంవత్సరంలో ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెరిగేలా చూడాలని పేర్కొన్నారు. అనంతరం కల్చరల్ ప్రోగ్రామ్స్ ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే స్టేట్, జిల్లా మరియు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప్పల్ డిపో టీచర్స్ అసోసియేషన్(యుటిఎ) అధ్యక్షులు వి.శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన




కార్యదర్శి డాక్టర్ వనజ, గౌరవ సలహాదారులు దశరథ, వ్యవస్థాపక అధ్యక్షులు జంగిటి కైలాసం, సవనీర్ కమిటీ అధ్యక్షులు వీరారెడ్డి, సివి. శ్రీనివాస్, ఎం.శశికుమార్, కోశాధికారి సదానందం, విజయలక్ష్మి, సయ్యద్ రూహీ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులు రోడ్లపై చెత్త వేస్తే రూ.1000 నుంచి 5000 వేల వరకు జరిమానాలు

**- రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ కె.రవికుమార్**

**పద్ధతి మార్చుకోకపోతే లైసెన్స్ రద్దు చేస్తాం**

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** రోడ్లపై చెత్త, వ్యర్థాలు వేసే వారికి జరిమానాలు విధించాలని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ కె.రవికుమార్ అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీ కమీషనర్ ఆదేశాల మేరకు శనివారం సర్కిల్ ఎస్ఎఫ్ఏలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి షాప్‌లో రెండు డస్ట్‌బిన్స్ పెట్టడంతో పాటు వారికి నల్ల కవర్లు ఇవ్వాలన్నారు. వీటిని సాట్ ఆటోలకు అనుసంధానం చేయాలని సూచించారు. రోడ్లపై చెత్త వేస్తున్న వారిని గుర్తించి షాప్‌ని బట్టి 1000 నుంచి 5000 వేల రవకు జరిమానాలు విధించాలన్నారు. రెండవ సారి కూడా ఇదే విధంగా చెత్త వేస్తే జరిమానాను రెట్టింపు చేసే విధంగా, షాప్ లైసెన్స్‌ను రదుద చేయాలని ఆదేశించారు. ప్రతి షాప్‌లో కూడా రెండు డస్ట్ బిన్స్ పెట్టాలని పెట్టకపోతే ఫైన్ కట్టాల్సి వస్తుందని సూచించారు. పెనాల్టీ విధించిన తర్వాత కేవలం ఆన్‌లైన్



ప్లాటుఫార్మ్ అయినటువంటి మై జీహెచ్ఎంసీ ఆప్, ద్వారా మాత్రమే చెల్లించాలని సిబ్బంది చేతికి డబ్బులు ఇవ్వవద్దు అని అన్నారు. ప్రతి వార్డుకి ముగ్గురు మెంబర్స్‌తో రెండు టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని టీమ్‌లు వారికి కేటాయించిన వార్డులని సందర్శించి రోడ్లపై చెత్త వేస్తున్న టీ బండ్లు, వీధి వ్యాపారులు, వైన్‌షాపుల వారు, కమర్షియల్ వ్యాపారస్తులని గుర్తించి ప్రతి రోజు 15 నుంచి 20 షాపులకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ పనులను పర్యవేక్షించాల్సిన బాధ్యత ఏఎంవోహెచ్‌పై ఉందని ఆదేశించారు. అదే విధంగా పౌరులు, వ్యాపారస్తులు తమ పరిసరాలలో, రహదారుల వెంబడి, ముఖ్యమైన దారుల వెంబడి ఎక్కడ చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని జీహెచ్ఎంసీకి పారిశుధ్య నిర్వహణలో తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY ,and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality,Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com